విలేఖరులు కావలెను
అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు : 7396014218 / 6302990763 సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు ఛీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 85 | శుక్రవారం 25 - 4 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 85 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 25 FRIDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00

## ప్రధాని మోదీ మాస్ వార్నింగ్



న్యూఢిల్లీ : ప్రధాని మోదీ ఉగ్రవాదులు..వారి మద్దతు దారులకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. భారత్ ఆత్మ పైన దుస్సాహసం చేసారని మండిపడ్డారు. దేశం దుఃఖంలో ఉందని చెప్పారు. ఈ దాడి పర్యాటకుల పై దాడి కాదు దేశంపై దాడిగా పేర్కొన్నారు. ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులను.. దాని వెనుక ఉన్నవారికి ఊహించిన దానికంటే ఎక్కువ శిక్ష పడుతుందని వెల్లడించారు. ఉగ్రవాదాన్ని మట్టిలో కలిపే సమయం ఆసన్నమైంది. ప్రపంచానికి తెలియజేస్తు న్నా ఉగ్రవాదులను వదిలి పెట్టమని ప్రధాని మోదీ తేల్చి చెప్పారు.

**కలలో కూడా ఊహించని శిక్ష** :పహల్గాం ఘటన పైన మోదీ ఉద్వేగానికి లోనయ్యారు. బీహార్ లో పర్యటనలో భాగంగా పహల్గాం ఘటన పైన మోదీ స్పందించారు. భారత్ పైన దుస్సాహసానికి దిగిన వారిని వదిలేని లేదని మోదీ స్పష్టం చేసారు. న్యాయం చేయడానికి అన్ని చర్యలు తీసుకుం టామన్నారు. భారత్ కు మద్దతుగా నిలిచిన ప్రపంచ దేశాలకు కృతజ్ఞతలు చెప్పారు. మరణించిన వారిలో దేశంలోని అన్ని ప్రాంతాల వారు ఉన్నారని వివరించారు. భారత్ సహనం పరీక్షిం చవద్దని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని తుది ముట్టించుతామని మోదీ ప్రకటించారు. ఎంతో మంది తమ వారిని కోల్పోయారని.. ఇది కేవలం పర్యటకుల పైన జరిగిన దాడి కాదన్నారు. భారత్ ఆత్మ పైనే దాడికి దిగారని మండిపడ్డారు. వీరికి సహకరించిన ఏ ఒక్కరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదని గర్జించారు.

**తుద ముట్టిస్తాం** : బీహార్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ మధుబనిలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సంద ర్భంగా బహిరంగ సభలో ప్రసంగించారు. పహల్గామ్ దాడి తర్వాత ప్రధాని మోదీ తొలిసారి ఇక్కడకు వచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొదట పహల్గామ్‌లో మరణించిన వారికి నివాళులు అర్పించారు. ఇప్పటికే పాకిస్థాన్ పైన దౌత్య సంబంధిత అంశాల పైన కఠిన నిర్ణయాలు తీసుకున్న ప్రధాని మోదీ.. ఇప్పుడు నేరుగా ఉగ్రవాదుల ఏరివేత పైన గురి పెట్టారు. ప్రధాని మోదీ ప్రపం చానికి సందేశం గా తన లక్ష్యాన్ని స్పష్టం చేసారు. ఊహకు మించిన ప్రతీకారం ఉంటుంద ని .. ప్రతీ ఒక్కరినీ ఏరివే స్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, నమో భారత్ రైలును ప్రధాని మోదీ ప్రారంభించారు.

## ఏఐ, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకతపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు వర్క్‌షాప్

అమరావతి: 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్సఫర్మేషన్' అంశంపై సచివాలయంలో ఉన్నతాధికారులతో వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు హాజరై, ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. ఈ వర్క్‌షాప్‌కు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్ హాజరయ్యారు. అలాగే వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్ఫర్మేషన్ సీఈవో ప్రకాశ్ కుమార్, డబ్ల్యూజీడీటీ డీన్ కమల్ దాస్‌తో సహా పలువురు నిపుణులు కూడా వచ్చారు. గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చ జరిగింది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్ పరిశీలన జరిగింది. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై నిపుణులు ప్రజంటేషన్ ఇచ్చారు. ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పలువురు నిపుణులు వివరించనున్నారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న



వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు, రెండోరోజు విభాగాధిపతులు హాజరుకానున్నారు.

## సింధూ జలాల ఒప్పందం నిలిపివేత!

### యుద్ధమేనంటూ పాక్ సంచలన నిర్ణయాలు

న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి మారణ హోమాన్ని సృష్టించిన క్రమంలో భారత్ తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. సీమాంతర ఉగ్రవాదానికి ముగింపు పలికే వరకు పాకిస్థాన్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దీనిపై తాజాగా పాక్ తన అక్కసు వెళ్లగక్కింది.సింధూ నదీ జలా ఒప్పందం అమలును నిలిపివేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయం చట్ట విరుద్ధమని పాక్ వ్యాఖ్యానించింది. ప్రపంచ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థలు మధ్యవర్తిగా ఉన్న ఈ ఒప్పందం నుంచి ఏకపక్షంగా వైదొలిగే అవకాశం లేదని వాదిస్తోంది. సింధూ నదీ జలాల ఒప్పందం నిలిపివేతతో నీటి యుద్ధానికి తెరతీస్తున్నారని పాక్ వ్యాఖ్యానించింది. ఈ జలాల్లో ప్రతి నీటి చుక్కా మాదేనని చెప్పుకొచ్చింది. ఈ హక్కును తాము చట్టపరంగా, రాజకీయంగా, అంతర్జాతీయంగా పూర్తి శక్తితో కాపాడుకుంటామని పాకిస్థాన్ మంత్రి అవాయిస్ లెఘారీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.కాగా, ఏ దేశంతో కుదుర్చుకున్న ఒప్పందాన్నైనా రద్దు చేసుకునే హక్కు భారత్ కు ఉంటుంది. అంతర్జాతీయ ఒప్పందాలకు సంబంధించిన వియన్నా ఒప్పందంపై భారత్ సంతకం చేయలేదు కాబట్టి.. పాక్ ఏ కోర్టుకు వెళ్లినా.. అంతర్జాతీయ సంస్థకు వెళ్లినా వారు ఎలాంటి తీర్పు ఇచ్చినా అది భారత్‌కు వర్తించదు. కాగా, సింధూ జలాలపైనే 80 శాతం పాక్ వ్యవసాయం ఆధారపడి ఉండటం గమనార్హం. దీంతో పాక్ ఎడారిగా మారే అవకాశం కూడా లేకపోలేదు.పహల్గాం ఉగ్రదాడు



లకు వ్యతిరేకంగా భారత్ తీసుకున్న నిర్ణయాలతో పాక్ కూడా కౌంటర్ చర్యలకు దిగుతోంది. సింధూ నదీ జలాల ఒప్పందం నిలిపివేతతో భారత్ యుద్ధానికి తెరతీసిందని పాక్ ఆరోపించింది. అంతేగాక, సైన్యానికి సెలవులు రద్దు చేసింది పాకిస్థాన్. ఒకవేళ భారత్ యుద్ధానికి దిగితే తిప్పికొట్టాలని పాక్ సైన్యానికి ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, వాఘా బోర్డర్ ను కూడా మూసివేసింది. భారతీయులకు సార్క్ వీసాలను పాక్ నిలిపివేసింది. సిమ్లా ఒప్పం దం సహా అన్ని ఒప్పందాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. భారత విమానాలకు పాక్ తన గగనతలం మూసి వేస్తున్నట్లు ప్రకటించింది. పాకిస్థాన్ లోని భారతీయులు 48 గంటల్లోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. భారత్‌తో వాణిజ్య కార్యకలాపాలను కూడా రద్దు చేసు కుంది. ఎగుమతులు, దిగుమతులు రద్దు చేసుకుంది.

## ప్రధాని మోదీ పర్యటనపై మంత్రి నారాయణ సమీక్ష



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2వ తేదీన ఇక్కడ పర్యటించనున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ధ్రువీకరించారు. ప్రధాని పర్యటనకు సంబం ధించిన ఏర్పాట్లపై మంత్రి ఈరోజు అధికారులతో సమీక్ష నిర్వహించారు. సభా వేదిక ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని కూడా వారు పరిశీలించారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ, ప్రధాని పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రధాని పర్యటన కేవలం గంటన్నర మాత్రమే ఉంటుందని, భద్రతా కారణాల దృష్ట్యా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రధాని కాన్వాయ్ సాఫీగా సాగేందుకు 8 మార్గాలను గుర్తించామని, సభకు వచ్చే వాహనాల పార్కింగ్ కోసం 11 ప్రాంతాలను సిద్ధం చేస్తున్నామని మంత్రి వివరించారు.గత ఐదేళ్లలో ఇబ్బందులు పడిన అమరావతి రైతులలో కొందరిని (కనీసం ముగ్గురు, నలుగురిని) ప్రధాని సమక్షంలో సన్మానించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భావిస్తున్నారని నారాయణ పేర్కొన్నారు. అదనపు ల్యాండ్ పూలింగ్ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చిస్తున్నామని, ప్రజల అంగీకారంతోనే పూలింగ్ ఉంటుందని, లేనిపక్షంలో భూసేకరణ గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన అన్నారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి నిర్మాణాన్ని చేపడుతున్నారని మంత్రి నారాయణ తెలిపారు.

## ఇక అలా పిలవద్దు, అతిక్రమించను - పవన్ కీలక నిర్ణయం..!



అమరావతి: డిప్యూటీ సీఎం పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అధికారులకు స్పష్టత ఇచ్చారు. ఉగ్రదాడి మృతులకు పవన్ కల్యాణ్, అధికారులు సంతాపం తెలిపారు. అధికారులు, ఉద్యోగుల సహకారంతో అనతికాలంలోనే వేల కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించినట్లు వివరించారు. అదే సమయంలో తన శాఖ అధికారులకు మార్గనిర్దేశం చేసారు. ఇప్పుడు పవన్ తీసుకున్న నిర్ణయం ప్రభుత్వ వర్గాల్లో ఆసక్తి కరంగా మారుతోంది.

**బలోపేతం చేస్తాం** :పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకల్లో పవన్ కల్యాణ్ కీలక నిర్ణయాలు వెల్లడించారు. గ్రామాలు స్వయంప్రతిపత్తి వ్యవస్థలుగా ఎదగాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. పంచాయ తీల నిధులు వాటికే ఖర్చు చేయాలని అధికారులకు చెప్పినట్లు పవన్ తెలిపారు. అధికారులు, ఉద్యోగుల సహకారంతో అనతికాలంలోనే వేల కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించినట్లు వివరించారు. పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాలనే చిత్తశుద్ధితో పనిచేసినట్లు పవన్ తెలిపారు. డబ్బులు, సిఫార్సులు లేకుండా పంచాయతీరాజ్‌లో బదిలీల ప్రక్రియ చేశామన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాలకు నిధులు ఇచ్చినట్లు వెల్లడించారు.

**జాప్యం వాస్తవమే** : ప్రభుత్వంపై నమ్మకం ఉంచి పనులు నిర్వహించిన గుత్తేదార్లకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నుంచి నిధుల విడుదలలో జాప్యం జరిగిన మాట వాస్తవమని అన్నారు. అతి త్వరలోనే నిధులు వస్తాయని తనకు సమాచారం వచ్చిందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు గత ప్రభుత్వం పంచాయితీలకు ఇవ్వలేదని, కూటమి రాగానే వెయ్యి కోట్లకు పైగా ఆర్థికసంఘం నిధులు విడు దల చేశామని పవన్ గుర్తు చేశారు. గ్రామాభివృద్ధి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నా మని వివరించారు. రూల్స్ బుక్‌ను ఎప్పటికీ అతిక్రమించి పనిచేయనని పవన్ కల్యాణ్?పేర్కొన్నారు.

**ఆ పదం వాడవద్దు** : పార్టీలకు అతీతంగా గ్రామాలకు నిధులు ఇచ్చామని, గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం వల్ల గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్న పవన్, కూటమి ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకంలో 75 లక్షలకు పైగా శ్రామికులకు నిధులు ఇచ్చామని గుర్తు చేశారు. ఉపాధి హామీ కూలీ అనే పదం వాడొద్దని, కూలీకి బదులుగా గ్రామీణ వికాస శ్రామికుడు అనే పదం ఉపయోగించాలని సూచించారు. పవన్ కాశ్మీర్ ఉగ్రదాడిలో మరణించిన ఏపీ వాసుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఈ సస్పెన్షన్ తాత్కాలికమే... మళ్లీ వస్తా: దువ్వాడ శ్రీనివాస్



అమరావతి: ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను క్రమశిక్షణ పరమైన కారణాలతో వైసీపీ నుంచి సస్పెండ్ చేయడం తెలిసిందే. తన సస్పెన్షన్ పై దువ్వాడ శ్రీనివాస్ ఓ వీడియోలో స్పందించారు. ఈ నెల 22న వైసీపీ తనను సస్పెండ్ చేసిందని, ఆ మేరకు విడుదల చేసిన ప్రకటనపై తన అభిప్రాయం తెలియజేస్తున్నానని వెల్లడించారు. "వైసీపీ గురించి మాట్లాడుకునే ముందు జగన్ గారి గురించి మాట్లాడుకోవాలి. నాకు ఈ స్థాయిని, హోదాను ఇచ్చింది జగనే... అందుకు గాను ఆయనకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. పార్టీ కోసం నేను చాలా కష్టపడి పనిచేశాను... పార్టీకి గొంతుకలా మారాను... నాడు ప్రతిపక్షాల మీద గట్టిగా విరుచుకుపడ్డాను. ఎంతో కష్టపడి పనిచేసిన నన్ను... అకారణంగా, వ్యక్తిగత కారణాలు అనే కారణంతో సస్పెండ్ చేశారని తెలిసింది. నా హృదయంలో జగన్ మోహన్ రెడ్డి గారు ఎప్పటికీ నిలిచి ఉంటారు. అయితే, రాజకీయ క్రీడలో నేను బలయ్యానేమో అనిపిస్తోంది. పాతికేళ్లుగా ప్రజా జీవితంలో ఉంటూ, ప్రజాసేవనే పరమావధిగా భావించిన నేను ఎప్పుడూ పార్టీకి ద్రోహం చేయలేదు, అవినీతి చేయలేదు, లంచాలు తీసుకోలేదు, అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు, భూకబ్జాలు చేయలేదు... పార్టీ కోసమే అహర్నిశలు పనిచేశాను. తాజాగా జరిగిన పరిణామాన్ని స్వీకరిస్తున్నాను. సస్పెన్షన్ అంటే తాత్కాలిక విరామం అని అర్థం. ఈ తాత్కాలిక విరామాన్ని ప్రకటించినప్పుడు నాకొకటి గుర్తొస్తోంది. గురజాడ అప్పారావు గారు ఓ మాట చెప్పారు... విజయం కోసం విసుగును వీడి విరామమెరుగక పనిచేయ ండోయ్ అన్నారు... నేను కూడా ఆ విధంగానే విరామం లేకుండా పనిచేస్తాను... కష్టపడి పనిచేస్తాను... స్వతంత్రుడిగా, తటస్థుడిగా, నన్ను నమ్ముకున్న ప్రజల కోసం, నా గ్రామాల కోసం, నాపై ఆధారపడి ఉన్న కార్యకర్తల కోసం, అభిమానుల కోసం నిరంతరం మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తాను... ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. గ్రామగ్రామాల్లో ఇంటింటికీ ఈ దువ్వాడ శ్రీనివాస్ మళ్లీ వస్తాడు... అన్నింటికీ కాలమే తీర్పు చెబుతుంది. నాకు ఇంతటి గౌరవాన్ని ఇచ్చిన టెక్కలి నియోజకవర్గ ప్రజలను ఎప్పటికీ మర్చిపోను. నా ఊపిరి ఉన్నంత వరకు వారి సేవలోనే నిమగ్నమై ఉంటాను. నా సేవలు ఎక్కడ అవసరమైతే అక్కడ నేను ప్రత్యక్షంగా ఉపయోగపడతాను. ఇప్పటివరకు అవకా శం ఇచ్చిన వైసీపీ అధినేత జగన్ కు నా హృదయపూర్వక నమస్కారాలు" అంటూ దువ్వాడ శ్రీనివాస్ తన వీడియోలో పేర్కొన్నారు.

# ఎడిటోరియల్

## ఆవిష్కరణల్లో వెనకబడితే భవిష్యత్తులో చోటుండదు

కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల అన్న ఒక మాట పలు విమర్శలకు దారితీయటమే గాక, చర్చలకూ తావిచ్చింది. "ఇవాళ భారతదేశంలో గొప్ప స్టార్టప్‌లు ఏమున్నాయి? మన శ్రద్ధ అంతా ఫుడ్ డెలివరీ యాప్స్‌కే పరిమితం! నిరుద్యోగులను చవకగా దొరికే కూలీల్లా తయారు చేసి, వాళ్ళచేత ధనవంతులకు ఇంటిపట్టునే భోజనం అందేలా చేస్తున్నామంతే!" కేంద్రమంత్రి మాటలు వినటానికి కటువుగా ఉండొచ్చు. కానీ అవి మన దేశ స్టార్టప్ వ్యవస్థలో ఉన్న అతి పెద్ద లోపాన్ని ఎత్తిచూపుతున్నాయి. అది%-% భవిష్యత్తుకు అవసరమైన సాంకేతిక ఆవిష్కరణల కొరత. దేశంలో ఒకపక్క సౌకర్యాల్ని పెంచే స్టార్టప్‌లు పెరుగుతుంటే, మరోపక్క నూతన ఆవిష్కరణల దిశగా ప్రయత్నాలు తగ్గుతున్నాయి. స్టార్టప్ కంపెనీల విషయంలో మన దేశం అమెరికా, చైనాల తర్వాత ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. కానీ, ఈ స్టార్టప్ కంపెనీలు చాలావరకు వినియోగదారుడికి సౌకర్యాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తున్నాయే తప్ప, గొప్ప మార్పు తేగల సాంకేతిక ఆవిష్కరణల దిశగా దృష్టి పెట్టడం లేదు. దీనికి ముఖ్య కారణం భారత ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వినియోగం మీద ఆధారపడి నడవటమే. దీనివల్ల పారిశ్రామికవేత్తలందరూ ఎక్కువ స్థాయిలో వినిమయం జరిగే రంగాల వైపే ఆసక్తి చూపుతున్నారు. ఈ%-%కామర్స్, ఆహారమూ కిరాణా వస్తువుల డెలివరీ, చిరుతిళ్ళ ఉత్పత్తి... తదితర రంగాలన్నీ ఇందులో భాగమే. ఈ రంగాల్లో పెట్టిన పెట్టుబడికి వెంటనే లాభాలు వస్తాయి కాబట్టి పారిశ్రామికవేత్తలు ఉత్సాహం చూపిస్తున్నారు.కానీ డీప్‌టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బయోటెక్నాలజీ, స్పేస్ టెక్నాలజీ... మొదలైన ఆవిష్కరణలు అవసరమైన రంగాల్లో పెట్టే ప్రయత్నం సాకారం కావటానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి పారిశ్రామికవేత్తలు అంతగా అటువైపు వెళ్ళటం లేదు. ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రభుత్వం అనేక విధానాలను ప్రకటిస్తున్నది. కానీ అసలైన సవాలు విధానాల రూపకల్పన కాదు, వాటి అమలు. ఆవిష్కరణల కేంద్రంగా కొనసాగే ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అనేక ముఖ్యమైన చర్యలు తీసుకున్నది. వీటిలో కొన్ని%-% నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎన్‌ఆర్‌ఎఫ్) స్థాపన, నేషనల్ ఏఐ మిషన్ ప్రారంభం, డీప్‌టెక్ స్టార్టప్‌లను (లోతైన సాంకేతిక ఆవిష్కరణలు అవసరమైన స్టార్టప్‌లను) ప్రోత్సహించేందుకు రూ.10వేల కోట్లతో 'ఫండ్ ఆఫ్ ఫండ్స్' ఏర్పాటు... మొదలైనవి. అయితే విధాన ప్రకటనలకూ, వాటి అమలుకూ మధ్య పొంతన లేకపోవడమే అసలు సమస్య. ఉదాహరణకు 2016లో భారత చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు ఆధ్వర్యంలో మొదలైన 'ఫండ్ ఆఫ్ ఫండ్స్' (ఎఫ్‌ఎఫ్‌ఎస్) విషయమే తీసుకుందాం. రూ.9,121కోట్లు ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఫండ్స్‌కు ఇస్తామని చెప్పి, ఏప్రిల్ 2023 నాటికి అందులో కేవలం రూ.3,931కోట్లు (43శాతం) మాత్రమే చెల్లించారు. 2018లో యుటిలైజేషన్ రేట్లు మరింతగా తగ్గటంతో ఇస్తామన్న రూ.920కోట్లలో కేవలం రూ.168 కోట్లు (18శాతం) మాత్రమే చెల్లించారు. ఇదేవిధంగా సూక్ష, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు మద్దతుగా 2020లో రూ.50వేల కోట్ల 'సెల్ఫ్ రిలయంట్ ఇండియా' (ఎస్‌ఆర్‌ఐ) ఫండ్‌ను ప్రకటించారు.కానీ దేశంలో నమోదైన దాదాపు 5.93 కోట్ల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో కేవలం 577 పరిశ్రమలు మాత్రమే దీని ద్వారా లబ్ధి పొందాయి. దీన్ని బట్టి లోపం ఎక్కడ ఉన్నదో స్పష్టంగానే తెలుస్తున్నది. సదుద్దేశ్యాలతో నిధుల కేటాయింపు జరుగుతున్నది. కానీ అమలులో వైఫల్యం వల్ల క్షేత్రస్థాయిలో వాటి ప్రభావం అంతంతమాత్రం. ఇలాంటి సవాళ్ళే మన దేశంలో రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ రంగాన్నీ వెంటాడుతున్నాయి. 2021%-%22 కేంద్ర బడ్జెట్‌లో నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌కు ఐదేళ్ళ కాలానికి రూ.50వేల కోట్లు కేటాయించారు. కానీ 2024%-%25 నాటికి ఈ కేటాయింపును కేవలం రూ.200కోట్లకు కుదించారు. మరోపక్క రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ రంగంపై 2009%-%10 సంవత్సరంలో చేసిన మొత్తం వ్యయం జీడీపీలో 0.82శాతం కాగా అది 2020%-%21 నాటికి 0.64శాతానికి క్షీణించింది. దీనికి భిన్నంగా, చైనా తన జీడీపీలో 2.24శాతాన్ని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు కేటాయిస్తుండగా, జర్మనీ, అమెరికా దేశాలు తమ జీడీపీలో 3శాతానికి పైగా ఇందుకు కేటాయిస్తున్నాయి. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ప్రస్తావించిన సాంకేతిక రంగంలోని ఆవిష్కరణల కొరతను తీర్చాలంటే ప్రభుత్వం చేస్తున్న విధాన ప్రకటనలు అర్థవంతంగా అమలయ్యేట్లు చూడాలి. అప్పుడే మన దేశం పెట్టుబడి ఆధారంగా నడిచే ఆర్థిక వ్యవస్థ నుంచి ఆవిష్కరణల ఆధారంగా నడిచే ఆర్థిక వ్యవస్థగా మారగలదు. మొదటగా%-% మన దేశం దీర్ఘకాలిక దృష్టిగల పెట్టుబడులను పెంచుకోవాలి. త్వరిత లాభాలను ఆశించని, ప్రయోగాలను తట్టుకునే ఇలాంటి పెట్టుబడి డీప్‌టెక్ స్టార్టప్‌లకు ఎంతో అవసరం. మన దేశపు అంతర్గత ఆస్తులు మొత్తం 11.1 ట్రిలియన్ డాలర్లని అంచనా.ఇందులో 65శాతం భౌతిక ఆస్తులుగా ఉన్నాయి. అంటే మన దగ్గర భారీ పెట్టుబడులు ఉన్నాయి గానీ వాటిని కొత్త సాంకేతికతల ఆవిష్కరణకు వినియోగించే ప్రయత్నాలు గానీ, ఆ దిశగా రిస్క్ చేసే తత్త్వం గానీ ఇక్కడ చాలా తక్కువ. అందుకే, స్థానికంగా పనిచేసే స్టాక్ ఎక్స్‌చేంజ్‌ల స్థాపన, దీర్ఘకాలిక ఆర్థిక సాధనాలను అమల్లోకి తేవడం, ఏర్పాటు దశలోనే ఎక్కువ కాలం తీసుకునే రంగాలకు పెట్టుబడుల మరలింపును ప్రోత్సహించడం... ఇలాంటి చర్యలు మన దేశంలో ఆవిష్కరణల కొరతను తీర్చగలవు.రెండోది%-% డీప్‌టెక్ స్టార్టప్‌ల కోసం కేటాయించిన రూ.10వేల కోట్ల నిధి విషయంలో దరఖాస్తు పద్ధతిని సరళీకరించడం, నిధుల కేటాయింపులో పారదర్శకత, ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్‌కూ స్టార్టప్‌లకూ మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం చాలా ముఖ్యం. మూడోది%-% డీప్‌టెక్ ఆవిష్కరణలలో ప్రైవేటు పెట్టుబడులను పెంచేందుకు పన్ను తగ్గింపు కీలకం. 2024లో చైనా ప్రభుత్వం అక్కడి సాంకేతిక సంస్థలపై 361 బిలియన్ డాలర్ల మేరకు పన్నుల, ఫీజుల తగ్గింపును ప్రకటించింది. ఇందులో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు 80.7 బిలియన్ డాలర్ల కేటాయింపు కూడా ఉంది. మరోపక్క, మన దేశం 2025%-%26 బడ్జెట్‌లో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌లో ప్రైవేటు పెట్టుబడుల ప్రోత్సాహం కోసం కేవలం రూ.20వేల కోట్లను కేటాయించింది. చైనా కేటాయింపుల్లో ఇది ఐదు శాతం కూడా కాదు. మన దేశ స్టార్టప్ రంగంలో వినియోగదారుల సౌకర్యాన్ని పెంచే ప్రయత్నాలే ఎక్కువ భాగాన్ని ఆక్రమిస్తున్నాయి. వీటి ప్రాముఖ్యాన్ని కాదనలేం. కానీ సాంకేతిక రంగంలో ఇవి మాత్రమే మనల్ని అగ్రస్థానంలో నిలబెట్టలేవు. పైన ప్రస్తావించిన కొన్ని పరిష్కార మార్గాలను అనుసరిస్తే మన స్టార్టప్ వాతావరణం మారుతుంది. ఆవిష్కరణల కొరత తీరుతుంది. కాబట్టి కేంద్రమంత్రి వ్యాఖ్యలు కాస్త కటువుగానే ధ్వనించినా, అవి మరీ అంత సత్యదూరం కావని మనం గుర్తించాలి. మారుతున్న ప్రపంచ రాజకీయ ఆర్థిక పరిణామాలు కొత్త ద్వారాలను తెరుస్తున్నాయి. ప్రపంచం మొత్తం ఆవిష్కరణలకు కొత్త కేంద్రాల కోసం వెతుకుతున్నది. మన దగ్గర ప్రతిభ ఉంది, మార్కెట్ ఉంది, పెట్టుబడులు ఉన్నాయి. ఇప్పుడు కావాల్సిందల్లా ప్రకటనలను అమలు చేయగల చిత్తశుద్ధి. నేషనల్ డీప్‌టెక్ స్టార్టప్ పాలసీ ముసాయిదాను ఆమోదించి అమలు చేయటం ఈ దిశగా వేయాల్సిన మొదటి అడుగు. ఈ పాలసీకి

## ఎస్టీల గృహ నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించుటకు "హాబిటాట్ ఫర్ హ్యూమానిటీ" ముందడుగు...



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 24 : ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద లబ్ధిదారులైన ఎస్టీల గృహ నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. న్యూఢిల్లీకి చెందిన హాబిటాట్ ఫర్ హ్యూమానిటీ ఇండియా బృందం గురువారం బాపట్ల జిల్లాకు చేరుకుంది. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిని స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాల యంలో బృందం మర్యాదపూర్వకంగా కలిసి చర్చించింది. సమాజంలో దారిద్ర్యరేక దిగువన ఉన్న ఎస్టీ కుటుంబాలకు ప్రభుత్వం గూడు కల్పించడం సంతోషదాయకమని కలెక్టర్ చెప్పారు. ఆర్థిక స్తోమత లేక చాలామంది అర్ధాంతరంగా గృహ నిర్మాణాలను నిలిపివేసిన విషయాలను బృందంతో కలెక్టర్ చర్చించారు. అత్యంత నిరుపేదలకు ప్రభుత్వం సహాయ అందిస్తున్నప్పటికీ డబ్బులు లేక కొందరు అర్ధాంతరంగా నిర్మాణ పనులను నిలిపివేశారని వివరించారు. అలాంటి నిరుపే దలకు మీ వంతు ప్రోత్సాహం అం దించాలని కోరారు. అత్యంత నిరుపేదలైన ఎస్టీల గృహ నిర్మాణా లకు మా సంస్థ నుంచి సహాయ సహకారాలు అంది స్తామని హాబిటాట్ ఫర్ హ్యూమానిటీ ఇండియా డైరెక్టర్ జస్టిన్ జెబాకుమార్



తెలిపారు. బహుళ జాతి కార్పొరేట్ సంస్థల సహకారంతో ఎస్టీలకు సహాయం చేయాలని మా సంస్థ నిర్ణయ ం తీసుకుందని వివరించారు. ఎస్టీ కాలనీలలో గృహ నిర్మాణాలకు ప్రోత్సాహం ఇస్తామన్నారు. అనంతరం బాపట్ల పట్టణంలోని తూర్పు లేఅవుట్‌ను కలెక్టర్ తో పాటు బృందం సభ్యులు సందర్శించారు. ఆయన వెంట జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి వై.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయుటకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి: ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ పరిధిలోని కొత్త నందాయపాలెం మరియు నల్లమోతు వారి పాలెం గ్రామాలలో జరిగిన ప్రత్యేక గ్రామ సభలలో పాల్గొని పంచాయతీ రాజ్ వ్యవస్త యొక్క ప్రాముఖ్యతను ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు వివరి0చారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, రాజ్యాంగ బద్ధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిపాలనా సౌలభ్యం కోసం మన పూర్వీకులు ప్రవేశపెట్టిన పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసుకోవటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి అని కోరారు. ప్రజారంజక పరిపాలన కొనసాగించిన కొంత మేధావులు పరిపాలనను ప్రజలకు చేరువ చేయటం కోసం కొన్ని సంస్కరణలు తెచ్చారు అని, అలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేసి పంచాయతీ రాజ్ వ్యవస్థను దృఢంగా తయారు చేసిన నాయకులను వారికి సహకరించిన అధికారులను గుర్తించుకోవటం మన బాధ్యత అని తెలియ జేశారు. ఆనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన స్వర్గీయ నందమూరి తారక



రామారావు మండలాల వ్యవస్థను తీసుకువచ్చి పరిపాలనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు అని కొనియాడారు. అదేవిధంగా గత ప్రభుత్వం సమయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పంచాయతీ రాజ్ వ్యవస్థలో పెను మార్పులు తీసుకుని వచ్చి, ప్రజల ముంగిట్లో పరిపాలనను అందించటం కోసం సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టడం అభినందించదగిన విషయం అని కూడా తెలియ జేశారు. 2010 ఏప్రిల్ 24 వ తేదీన స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రవేశ పెట్టిన పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో జరుపుకోవటం విశేషం గా చెప్పుకోవచ్చు. ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయటం కోసం చేస్తున్న కృషి సంతోష దాయకం అని కొనియాడారు. గ్రామాలలో ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు మరియు గ్రామస్తులు సమన్వయం చేసుకుంటూ పంచాయతీల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి, సభాకార్యక్రమంలో పాల్గొన్న అందరికీ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో కొత్త నందాయ పాలెం సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ, అయ్యప్ప రెడ్డి, సెక్రెటరీ మురళీ రెడ్డి, నల్లమోతు వారి పాలెం సెక్రెటరీ పి వేంకటేశ్వర రావు, గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు, టీడీపీ ఇన్చార్జి మునిపల్లె చిన్న, జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు సచివాల యం సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భావనారాయణ స్వామి దేవాలయ కట్టడాల పరిరక్షణకు వారసత్వ బైలాస్ రూపొందిస్తున్నాం

రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 24 : మరో కొన్ని సహస్రాబ్దాల పాటు భావనారాయణ స్వామి దేవాలయ కట్టడాల పరిరక్షణకు అవసరమైన వారసత్వ బైలాస్ రూపొందిస్తున్నామని 'ఇంటాక్,' (ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్) జాతీయ వారసత్వ డైరెక్టర్ ఏ విజయ చెప్పారు. గురువారం ఢిల్లీ నుండి వచ్చిన ఇంటాక్ బృందం దేవాలయాన్ని సందర్శించింది. ఇటువంటి చారిత్రకమైన దేవాలయాల అద్భుత వారసత్వాన్ని కొనసాగించుటకు ఆర్కిలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా వారితో కలిసి కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. దేవాలయం చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఉన్న పలు వారసత్వ కట్టడాలను వారు సందర్శించారు. ఇందులో భాగంగా శ్రీపాద, నోరి, కంభంపాటి, దేశరాజు వారి భవనాలను వారు పరిశీలించారు. దేవాలయం తో పాటు, వాటన్నిటినీ పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ఆమె వివరించారు. ఢిల్లీ నుండి వచ్చిన బృందంలో విజయతో పాటు, ఆర్కిటెక్ కన్జర్వేషనెస్ట్. దీప్తి శర్మ కూడా ఉన్నారు. ఈ బృందంతో పాటు ఇంటాక్ రాష్ట్ర కన్వీనర్ ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, ఆర్కిలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు చెందిన డి ఫణీంద్ర విచ్చేశారు. వారికి ఇంటాక్ బాపట్ల జిల్లా కన్వీనర్ డాక్టర్ పి సి సాయిబాబు స్వాగతం పలికారు. బృంద0ల్లోని నలుగురు సభ్యులని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఘనంగా దేవాలయంలో సత్కరించారు. ఈ



కార్యక్రమంలో ఫోరం సభ్యులు జీ వెంకటేశ్వర్లు, ఎం నరసింహారావు పాల్గొన్నారు. దేవాలయ వంశపారంపర్య ధర్మకర్త దేశిరాజు రమణబాబు, శ్రీరామచంద్రమూర్తి, ఉమాదేవి, రాజేష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మే 12 న జరుగు కామ్రేడ్ శేషశాస్త్రి 75 వ వర్ధంతి స్మారక సభను జయప్రదం చేయండి...

రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 24 : 1938వ సంవత్సరంలో దేశ స్వాతంత్ర్యం కోసం ఉప్పొంగిన యువజన విద్యార్థి ఉద్యమాలు శేషశాస్త్రిని కార్యోన్ముఖిన్ని చేశాయి. ఆ పోరాటాల్లో బ్రిటీష్ ప్రభుత్వం 18 నెలలు అతి దారుణ స్థితిలో ఆలీపూర్ సెంట్రల్ జైళ్ళో కామ్రేడ్ శేషశాస్త్రిని బంధించారు. 1942 లో నరసరావుపేట ప్రజా పోరాటంలో ఆరునెలలు జైలు శిక్షలో పోలీసుల హింసకి గురయ్యాడు. కామ్రేడ్ శాస్త్రి కమ్యూనిస్టు పార్టీలో చేరి, రైతు, కూలీ, యువజన, విద్యార్థి ఉద్యమాలకు ప్రాణం పోశాడు. 1948లో కమ్యూనిస్టు పార్టీ బాపట్ల ఆర్గనైజరుగా సుదీర్ఘ కార్యక్రమాలు రూపొందించాడు. కార్మికుల్నీ, కర్షకుల్నీ సంఘటితపరిచి తరతరాల నుండీ బానిసత్వంలో సతమతమయ్యే వాళ్ళకు చైతన్య స్పృహ కలిగించి, వారి హక్కులూ, బాధ్యతల పోరాటాల్లోఅగ్రగామిగా నిలిచాడు. భారత కమ్యూనిస్టు పార్టీ బాపట్ల తాలూకా కార్యదర్శిగా వుంటూ, దళితులు, గిరిజనులు, బుంగపోత కార్మికులు, పాకీపనివారు, తదితరుల అభ్యున్నతికి, వారి సామాజిక



హక్కుల కోసం అహోరాత్రులూ కృషి చేశాడు. నెహ్రూ, పటేల్ ప్రభుత్వం భారత కమ్యూనిస్టు పార్టీని నిషేధించినా, కా.శాస్త్రి ఉప్పరపాలెం ప్రధాన కేంద్రంగా, ఏ ఒక్క కార్యక్రమం ఆగకుండా కార్యకలాపాలు నిర్వహించారు. దీనితో మలబార్ పోలీసులు ఒక వ్యక్తి యిచ్చిన సమాచారంతో కా.శాస్త్రిని పట్టుకుని పోలీసు క్యాంపులో చిత్రహింసలు పెట్టి, 1950 మే నెల 12వ తేదీన, పెదనందిపాడు మండలంలోని పాలపర్రు గ్రామం చింతలతోపులో చెట్టుకి కట్టేసి అమానుషంగా కాల్చి చంపారు. నెహ్రూ, పటేల్ పాలనలో నేరారోపణ, విచారణలు లేకుండానే తుపాకులతో కాల్చి, హత్య చేశారు.ప్రజా విముక్తిపోరాటంలో 31 సంవత్సరాల వయసులోనే తన జీవితాన్ని త్యాగం చేసిన విప్లవ యువయోధుడు కామ్రేడ్ శేషశాస్త్రి. స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పుకుంటున్న 77 సంవత్సరాల పాలనలో పేదలు నిరుపేదలవుతుంటే, కొంతమంది పాలకుల మద్దతుతో అతిగా సంపద దోపిడీ చేసి పోగేసుకుంటున్నారు.ప్రజల గౌరవప్రదమైన జీవనం కోసం నిరంతరం తపించిన కామ్రేడ్ శేషశాస్త్రి 75 వ వర్ధంతి మే 12 న కా.శేషశాస్త్రి సెంటరులో (చీలు రోడ్డు సెంటరు) జరుగుతుంది. ప్రజల హక్కులకై ప్రాణాలర్పించిన అమరులను స్మరించుకుందాం. ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని, సభను జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# బదలీ పై వెళుతున్న జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్‌కు ఘనసత్కారం



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 24 : రెవిన్యూ శాఖకు జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ చేసిన సేవలు మరువరానివని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ బదిలీ పై వెళుతున్న సందర్భంగా వీడ్కోలు అభినందన సభ కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని సమావేశ మందిరంలో బుధవారం జరిగింది. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, బాపట్ల, వేమూరు శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ, నక్క ఆనందబాబు, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్, జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ కలిసి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ కు శాలువాలు కప్పి పుష్పమాలలు,



జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దారులు, కలెక్టరేట్ సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించారు. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ జిల్లా సంయుక్త కలెక్టర్ బదిలీపై ఆర్టిజిఎస్ కు వెళుతున్నందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వరదలలో కొట్టుమిట్టాడుతున్న సమయంలో జెసి విధులకు హాజరైనారాని తెలిపారు. ఆయన 2021 బ్యాచ్ కు చెందిన వారిని, ఆయన కుర్రవారని, వారికి అనుభవం ఉందో లేదో అనే సంశయం లో ఉన్నానని ఆయన తెలిపారు. జెసి కి ఇచ్చిన విధులను నిర్వహించడంలో వారు చేసిన కృషి ని ఆయన కొనియాడారు. వరద సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వస్తున్నారని సమాచారం తెలిసినప్పుడు వారి రూట్ మ్యాప్ తయారు చేయడంలో తనములకలైన సమయంలో జెసి గూగుల్ ద్వారా రూట్ మ్యాప్ తయారుచేసి చూపించాలని అన్నారు. మెగా పేరెంట్ మీటింగ్ లో పూర్తి బాధ్యతలు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. కొత్తగల్లపాలెంలో పి4 ప్రారంభ కార్యక్రమంలో జేసి బాధ్యత తీసుకొని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆయన అన్నారు. జిల్లా పిజిఆర్ఎస్ లో వెనుకబడి ఉన్నదని, దాన్ని అధిగమించి మొదటి స్థాయికి తీసుకురాగలిగారని అన్నారు. రీ సర్వేలో కూడా జిల్లాను నెంబర్ వన్ స్థాయికి తీసుకువచ్చారని. జిల్లాలో 89 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడంలో జెసి పాత్ర ఎంతో ఉందని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధులకు ఆయన ప్రీతిపాత్రులైనారని అన్నారు. జెసి అందరితో స్నేహపూర్వకంగా ఉంటారని అన్నారు. వారితో కలిసి పనిచేసిన మధురానుభూతులు పదిలంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. చెరగని చిరునవ్వుతో చురుకుగా పనిచేయడం జెసికి ఆభరణం లాంటిదన్నారు. జెసి ముఖం చూస్తే మనకు ఉండే టెన్షన్ పోతాయని ఆయన అన్నారు. జెసి నిజాయితీగా నిస్వార్ధంగా పనిచేసే వ్యక్తిని ఆయన అన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఉంటూ వారి జీవనం గడిపారని అన్నారు. ఆర్టిజిఎస్ కి వెళ్లటం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. జెసిని ఒక కుటుంబ సభ్యునిగా భావించానని, ఆయన వెళ్లడం చాలా బాధాకరమని, ఆయన వెళ్లిన చోట విజయాలు సాధించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.



బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ మాట్లాడుతూ జెసి బాపట్ల జిల్లా వదిలి వెళ్లటం దిగులుగా ఉందన్నారు. ఆయన చూడటానికి చాలా నెమ్మదస్తులుగా ఉంటారని, వారు చేసే పనులు చాలా వేగంగా ఉంటాయని ఆయన అన్నారు. ఆయన ప్రవర్తన సాధారణ మనిషి లాగా ఉంటుందని అన్నారు. వారిలో నిజాయితీ, ధైర్యం,వేగంగా పనిచేయటం గొప్పతనం అన్నారు. వారు కేవలం తక్కువ కాలంలో పనిచేసి వెళ్లిపోవడం చాలా బాధాకరమన్నారు. ఎవరైనా ఉద్యోగంలో చేరిన తర్వాత పనిచేస్తారని, కానీ జేసీ పని చేసిన తర్వాత ఉద్యోగంలో చేరాలని ఆయన అన్నారు. జేసీ సేవలను గుర్తించి వారిని మంచి పోస్టుకు బదిలీ చేశారని అన్నారు. వారి విజయం వారి సర్వీస్ లో ఉండాలని అన్నారు. ఎక్కడికి వెళ్లినా బాపట్ల ప్రజలకు సహాయం అందించే విధంగా ఉండాలని కోరారు. జిల్లా కలెక్టర్ గా అవకాశం వస్తే బాపట్లకు రావాలని ఆయన కోరారు. ప్రభుత్వంలో, ప్రజలతో మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన అన్నారు. జెసి చీఫ్ సెక్రటరీ స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు మాట్లాడుతూ, జిల్లా సంయుక్త కలెక్టర్ బదిలీపై ఆర్ టి జి ఎస్ కు సీఈవోగా వెళ్లటం ఆనందకరమని, మరో పక్క బాధాకరమని ఆయన అన్నారు. జాయింట్ కలెక్టరుగా రాకమునుపే తెనాలి సబ్ కలెక్టర్ గా పరిచయం ఉందన్నారు. తెనాలిలో పసుపు కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదానికి గురైన సందర్భంలో వారు వ్యవహరించిన తీరు అభినందనీయమని ఆయన అన్నారు. ఏ విషయం అయినా సానుకూలంగా స్పందిస్తారని, ఈ ప్రాంతంలోని సమస్యలు, ప్రజల అవసరాలు గుర్తెరిగి పనిచేసిన అధికారని ఆయన అన్నారు. వీరి సేవలను గుర్తించి ఆర్టిజిఎస్ కు తీసుకోవడం జరిగిందన్నారు. వారికి మంచి అవకాశాలు రావాలని, భవిష్యత్తులో మంచి స్థానాల్లో ఉండాలని ఆయన అన్నారు. బాపట్ల జిల్లాలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు అందించిన సేవలు, సహకారం ఎన్నటికీ మరువలేనిదన్నారు.జిల్లా పౌర సరఫరాల శాఖ, బావుడా, రెవెన్యూ శాఖ సిబ్బంది సహకారంతోనే పనిచేశానని ఆయన అన్నారు. జిల్లా ప్రథమ స్థానంలో ఉండటానికి అధికారుల పనితీరే కారణమని ఆయన అన్నారు. అధికారులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇనాం భూముల విషయంలో అధికారులు చాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. పరిపాలన వ్యవహారాలలో డిఆర్ఓ సహాయ సహకారాలు అందించారని ఆయన అన్నారు. ఎటువంటి విషయంలోనైనా ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలు అందించారని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ గారు చాలా అనుభవం కలిగిన వ్యక్తిని ఆయన అన్నారు. వారి అనుభవంతో చాలా నేర్చుకున్నానని అయన తెలిపారు. రెవెన్యూ పరంగా ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు కలెక్టర్ గారితో చర్చించి వాటి పరిష్కరించగలిగానని ఆయన అన్నారు. కలెక్టర్ గారి సూచనలు, సలహాలు మేరకు పనిచేయగలిగానని ఆయన అన్నారు. నేను ఎప్పుడూ ఒంటరిగా ఉన్నానని అనుకోలేదని కుటుంబ సభ్యులతో కలిసి ఉన్నట్లు భావించాలని ఆయన అన్నారు. అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వీరలేశ్వర్ మాట్లాడుతూ, జెసి గారికి అభినందనలు తెలిపారు. వారు వచ్చి తక్కువ కాలమైనా వారితో పని చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. జెసి చాలా సూక్ష్మ గ్రహి అని ఆయన అన్నారు. జెసి ఎంతటి సమస్యనైనా చాక చక్యంగా పరిష్కరించడం వారి గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. పోలీస్ శాఖకు జేసీ అంటే చాలా ఇష్టమని ఆయన అన్నారు. వారికి వారి కుటుంబానికి అంతా మంచి జరగాలని అన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ వారి సేవలు, వారి అనుభవం, వారి విధుల పట్ల అంకిత భావం, వారు చేసిన



సూచనలు, వారి నుండి నేర్చుకున్న పాఠాలు, దాని ద్వారా పలు శాఖల యొక్క పనితీరు మేరుగుపరుచుకోవటం లో దోహదపడ్డాయని, వారు జిల్లాలోని అనేక సమస్యలను పరిష్కరించారని పలువురు అధికారులు వారి గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, బాపట్ల,చీరాల, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారులు,మండలాల తాసిల్దారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితులలో మహిళల రక్షణకు "శక్తి యాప్" ఎంతో ఉపయోగపడుతుంది...



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 24 : "శక్తి యాప్" వినియోగించడం వలన మహిళలకు మరింత భద్రత చేకూరుతుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. "శక్తి యాప్" యొక్క ఉపయోగాలు, అందులో నిక్షిప్తం చెయ్యబడిన సమాచారం, వినియోగించు విధానం తదితర అంశాల గురించి మహిళలకు, విద్యార్థినిలకు విస్తృత అవగాహన కల్పించాలని "శక్తి బృందాలను" జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం జిల్లాలోని శక్తి బృందాలు వారి పరిధిలోని కళాశాలలు, కోచింగ్ సెంటర్స్,




వ్యాపార సముదాయాలు, మాల్స్, రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ లు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో మహిళలకు విధ్యార్థినులకు శక్తి యాప్ గురించి వివరించి వారి మొబైల్ లలో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకొనే విధంగా విస్తృత అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితులలో మహిళల రక్షణకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ లలో మహిళల ఫిర్యాదులను స్వీకరించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "ఉమెన్ హెల్ప్ డెస్క్", పోలీస్ స్టేషన్లకు వచ్చి తమ సమస్యలను చెప్పుకోవడానికి ఇబ్బందిగా భావించే మహిళలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి "సఖి వన్ స్టాప్ సెంటర్" సేవల వినియోగం గురించి, అత్యవసర పరిస్థితులలో బాలబాలికలకు సంబంధించిన సమస్యలకు 1098, మహిళలకు సంబందించిన సమస్యలకు 181, పోలీస్ శాఖను సంప్రదించేందుకు 100/112, సైబర్ నేరాలకు గురైతే సంప్రదించవలసిన 1930, మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం అందించాడనికి 1972 హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి శక్తి బృందాలు అవగాహన కల్పించాయి

# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో పంచాయతీలు బలోపేతం



కాకినాడ రూరల్ఏప్రియల్, 24 : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో కీలకమైన పంచాయతీరాజ్ వ్యవస్థ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కృషితో బలోపేతం కానున్నాయని సర్పంచ్ గోన అనూష ఆంజనేయులు పేర్కొన్నారు.కాకినాడ రూరల్ కరప మండలం గొడ్డటిపాలెం గ్రామపంచాయతీ లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1993 ఏప్రిల్ 24 నుండి అమలులోకి రావడంతో అప్పటినుండి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ చట్ట సవరణతో పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదా లభించిందన్నారు. రాజకీయ అధికారం క్షేత్రస్థాయికి వికేంద్రీకరించబడిందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యధిక ప్రజా భాగస్వామ్యానికి ఆనవాలు మన పంచాయతీలని అన్నారు. కానీ కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల పంచాయతీరాజ్ సంస్థలు ఆర్థికంగా కుదే లయ్యాయని అన్నారు. కానీ రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ రాకతో గ్రామాలకు మళ్లీ స్వర్ణ యుగం, పంచాయతీలకు మంచి రోజులు వచ్చాయని అన్నారు .గ్రామాలకు ఏం చేస్తే తిరిగి పునర్జీవనం పొందుతాయో ఆ దిశగా పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ సంస్థలను గాడిలో పెడుతున్నారని అన్నారు. గ్రామాల అభివృద్ధితోనే దేశ ఆర్థిక అభివృద్ధి అన్న మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని గోన అనుష ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేయడం జరిగింది. ఈ పంచాయతీ కార్యదర్శి సుధారాణి, వీఆర్వో హరిచంద్ర, నీటి సంఘం డైరెక్టర్ కడియాల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మేడిశెట్టి పాపారావు,జనసేన సీనియర్ నాయకులు నక్క బ్రహ్మాజీ,ఆలమూరు చిన్నారావు, కూటమి నాయకులు , వార్డు సభ్యులు,ఏఎన్ఎం చంద్రకళ, అంగన్వాడి వర్కర్స్, ఆశ వర్కర్స్,ఫీల్డ్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది, కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళా సంఘాలలోని నిరక్ష రాశులకు ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యతను అందించేందుకై ఉల్లాస్ కన్వర్జెన్స్

రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 24 : జిల్లాలోని డ్వాక్రా మహిళా సంఘాలలో ఉన్న చదువురాని మహిళలకు, అంగన్వాడీ ఆయాలు, పాఠశాలల్లో పనిచేసే వంటవారు, వారి సహాయకులు, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ కార్మికుల లో చదువురాని వారికి చదవడం రాయడం నేర్పించడంతో పాటు, వారికి ఆర్థిక అక్షరాస్యతను, సాంకేతిక అక్షరాస్యతను అందజేసి, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచే ఉద్దేశ్యంతో వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో ఎస్.ఈ.ఆర్.పి ద్వారా చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా కమిటీ సభ్యులతో జిల్లా రెవెన్యు అధికారి



కన్వర్జెన్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు. మొదటి విడతలో 15,268 మంది ఈ కార్యక్రమంలో నమోదు కాగా, 2వ విడత ఉల్లాస్ కార్యక్రమంలో 31,228 మంది చదువు రాని వారిని నమోదు చేసుకుని, అక్షరాస్యులను చేయడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగింది. స్వయం సహాయక బృందాల మహిళలు, ఇతర అభ్యాసకులు , రోజూ తరగతులకు హాజరై, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యు అధికారి తెలియజేసారు. ఈ కార్యమంలో జిల్లా కమిటీ సభ్యులు వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ శ్రీ జగన్మోహనరావు, నోడల్ అధికారి శ్రీ మధుసూదన రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, పి.డి, , డి.ఈ.ఓ, సి.ఎం.ఎం, ఎం.ఈ.పి.ఎం.ఏ, పర్యవేక్షకులు కొణిదల మనోరంజన్, ప్రసాద్లు పాల్గొన్నారు.

# తిరుమలలో హై అలర్ట్.. తనిఖీలు ముమ్మరం, రంగంలోకి భద్రతా సిబ్బంది

అమరావతి : జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో తిరుమలలో హై అలర్ట్ ప్రకటించారు. టీటీడీ విజిలెన్స్ సిబ్బంది కొండపై భద్రతను కట్టుదిట్టం చేశారు. అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల్లో వాహనాలు, భక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. శ్రీవారి ఆలయ పరిసరాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు టీటీడీ తెలిపింది. ఆలయ సిబ్బందితో ఆక్టోపస్ దళం మాక్ డ్రిల్ నిర్వహణ కూడా జరుగుతోంది.తిరుమలలో హై అలర్ట్ ప్రకటించారు.. కొండపై భద్రతను విజిలెన్స్ సిబ్బంది కట్టుదిట్టం చేశారు. జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్ర దాడి జరగడంతో.. ముందస్తు జాగ్రత్తగా తిరుమలలో కూడా సెక్యూరిటీ కట్టుదిట్టం చేస్తోంది టీటీడీ. తిరుమల ఘాట్ రోడ్డులోని లింక్ రోడ్డు సమీపంలో వాహనాలను టీటీడీ విజిలెన్స్ సిబ్బంది తనిఖీ చేస్తున్నారు. అనుమానం వచ్చిన వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. తిరుపతి నుంచి తిరుమలకు వచ్చే అన్ని వాహనాలను, భక్తులను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. మొదట అలిపిరి తనిఖీ కేంద్రంతో పాటు ఘాట్ రోడ్డులో పలుచోట్ల ఆర్టీసీ బస్సులను ఇతర ప్రైవేటు వాహనాలను, అందులోని లగేజీని సైత తనిఖీ చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు టీటీడీ చెబుతోంది. శ్రీవారి ఆలయ పరిసరాలలోనూ భద్రతను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. నిఘవర్గాల హెచ్చరికల నేపథ్యంలో టీటీడీ యంత్రాంగం తిరుమల కూడా భద్రత కట్టుదిట్టం చేసింది చెబుతున్నారు.తిరుమలకు అలిపిరి మీదుగా వాహనాలతో పాటుగా కాలినడకన వచ్చే రెండు మార్గాలు ఉన్నాయి. అలాగే శ్రీవారి మెట్టు నడకమార్గం ఉంది. తిరుమలకు వాహనాల్లో వెళ్లే భక్తుల లగేజీని అలిపిరి సప్తగిరి చెకింగ్ పాయింట్ దగ్గర తనిఖీలు చేస్తారు. అలిపిరి, శ్రీవారి మెట్టు నడకమార్గంలో వెళ్లే భక్తుల లగేజీని కూడా చెక్ చేసిన తర్వాతే అనుమతిస్తారు. ప్రస్తుతం తిరుమలలో రద్దీ ఎక్కువగా ఉండటం, కాశ్మీర్ ఉగ్రదాడితో తిరుమలలో కూడా హై అలర్ట్ ప్రకటించారు.. తనిఖీలను ముమ్మరం చేశారు. ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు తీసుకుంటున్నారు విజిలెన్స్ అధికారులు.

# తిరుమల శ్రీవారికి గుడివాడ భక్తుడి భారీ విరాళం..

అమరావతి: తిరుమల శ్రీవారికి ఓ భక్తుడు రూ.10 లక్షల విరాళం అందజేశారు. అలాగే తిరుమలలో భాష్యకారుల ఉత్సవం ఘనంగా ప్రారంభమైంది, ఇది 19 రోజుల పాటు జరగనుంది. తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో కూడా శ్రీ భాష్యకార్ల ఉత్సవం మొదలైంది. మే 3న శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయంలో పుష్పయాగం జరగనుంది. ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కండి.తిరుమల శ్రీవారి దర్శనానికి ప్రతి రోజూ వేలాదిమంది భక్తులు దేశ, విదేశాల నుంచి తరలివస్తుంటారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని.. కానుకలు, విరాళాలను అందిస్తుంటారు. తాజాగా మరో భక్తుడు తిరుమల శ్రీవారికి భారీగా విరాళం సమర్పించారు. తిరుమల శ్రీవారి అన్నదానం ట్రస్టుకు ఓ భక్తుడు రూ.10 లక్షల విరాళం అందజేశారు. తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్ కాంప్లెక్స్ ఆవరణలో గుడివాడకు చెందిన సి ప్రసాద్ అమెరికాలో ఉంటున్న తన కుమారుడు సాయిరాజా తరఫున ఈ రూ.10 లక్షల చెక్కును కేంద్ర మాజీమంత్రి, టీటీడీ పాలకమండలి సభ్యురాలు పనబాకలక్ష్మికి అందజేశారు. కలెక్టర్ వెంకటేశ్వర్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ పాల్గొన్నారు.తిరుమల శ్రీవారి ఆలయంలో భాష్యకారుల ఉత్సవం ఘనంగా ప్రారంభమైంది. 19 రోజుల పాటు ఈ ఉత్సవం జరుగనుంది. మే 2న శ్రీ భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు. భగవద్ రామానుజులు విశిష్టాద్వైత సిద్ధాంతపరంగా మీమాంస గ్రంథానికి "శ్రీభాష్యం" పేరుతో వ్యాఖ్యానం చేశారు. అందుకే భాష్యకారులుగా పేరొందారు. శ్రీరామానుజులవారు జన్మించిన అరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాదీ శ్రీవారి ఆలయంలో భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు. భాష్యకారుల ఉత్సవాల మొదటిరోజున బుధవారం ఉదయం శ్రీవారి ఆలయంలో మొదటి గంట అనంతరం శ్రీ రామానుజులవారిని బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా జీయ్యంగార్లు దివ్యప్రబంధ గోష్టి చేపట్టారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రీ భాష్యకార్ల( శ్రీ రామానుజాచార్యులు) ఉత్సవం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. మే 2వ తేదీ వరకు పది రోజుల పాటు ఈ ఉత్సవం జరుగనుంది. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం 7.30 నుండి 8.30 గంటల వరకు భాష్యకార్ల వారిని బంగారు తిరుచ్చిపై ఆలయ చిన్నమాడ వీధి ఉత్సవం, సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు పెద్దమాడవీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఉదయం ఊరేగింపు అనంతరం ఆలయంలో తిరుమంజనం, సాత్తుమొర, ఆస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ ధనంజయ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.తిరుపతి శ్రీకోదండరామస్వామి వారి ఆలయంలో మే 3వ తేదీన పుష్పయాగం నిర్వహించనున్నారు. మే 2వ తేదీన సాయంత్రం పుష్పయాగానికి అంకురార్పణ జరుగనుంది. మే 3న ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారికి పలు రకాల పుష్పాలతో అభిషేకం చేస్తారు. అనంతరం రాత్రి 7 గంటలకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామి వారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహిస్తారు. గృహస్తులు(ఇద్దరు) రూ.1,000/- చెల్లించి టికెట్ కొనుగోలుచేసి పుష్పయాగంలో పాల్గొనవచ్చు.శ్రీ కోదండరామాలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం విదితమే. ఈ బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని అర్చకులు తెలిపారు.

# ఢిల్లీ టు అమరావతి.. ప్రధాని మోదీ అమరావతి ఫుల్ షెడ్యూల్ విడుదల

అమరావతి: ప్రధాని మోదీ మే 2న ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నారు! అమరావతిలో సందడి నెలకొంది. రాజధాని పునర్నిర్మాణ పనులకు ఆయన శ్రీకారం చుట్టనున్నారు. భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు జరిగాయి, దాదాపు ఐదు లక్షల మంది హాజరవుతారని అంచనా. మోదీ రోడ్ షోలో పాల్గొని, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ పర్యటన రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి మార్పులు తెస్తుందో వేచి చూడాలి. ప్రధాని టూర్ వివరాలు ఇలా ఉన్నాయి.ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటనకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. మే 2న రాష్ట్ర రాజధాని అమరావతిలో పునర్నిర్మాణ పనుల్ని ప్రారంభించనున్నారు.. భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు దాదాపు 5 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నారు. ప్రధాని మోదీ మే 2న మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. ఈ మేరకు ప్రధాని మోదీ అమరావతి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను కూడా విడుదల చేశారు.ప్రధాని మోదీ 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు అమరావతిలోని హెలిప్యాడ్‌కి చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రధాన వేదిక వరకు 1.1 కి.మీ. మేర రోడ్డు షోలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటారు.. ఈ రోడ్డు షో 15 నిమిషాలపాటు ఉంటుంది. అనంతరం 3.45 గంటల నుంచి 4 గంటల వరకు అమరావతి పెవిలియన్‌ను సందర్శిస్తారు. ఆ తర్వాత సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు సభ నిర్వహిస్తారు. అనంతరం అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం సభలో ప్రసంగిస్తారు. ఆ సభను ముగించుకుని సాయంత్రం 5.10 గంటలకు హెలికాప్టర్‌లో బయల్దేరి గన్నవరం విమానాశ్రయానికి వెళతారు. గన్నవరం నుంచి బయల్దేరి 5.20కి బయల్దేరి ఢిల్లీ వెళతారు.ప్రధాని సభ కోసం మూడు వేదికలు సిద్ధం చేస్తున్నారు అధికారులు. ప్రధాన వేదికపై ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా మొత్తం 20 మంది ఆసీనులవుతారు. మిగతా వీవీఐపీల కోసం మరో వేదిక ఏర్పాటు చేసి దానిపై 100 మంది ఉంటారు. ప్రధాని సభకు రాష్ట్రం నలుమూలల నుంచి దాదాపు 5 లక్షల మంది ప్రజలు వస్తారని అంచనా వేస్తున్నారు. ప్రజల రాకపోకల కోసం 8 రోడ్లను, 11 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# నన్ను బూతులు తిట్టినా, సైకో అన్నా నో ప్రాబ్లం.. అది మాత్రం ఖాయం: కేశినేని నాని



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఉర్సా క్లస్టర్ భూముల కేటాయింపు దుమారం రేపుతోంది. రూ.3,000 కోట్ల విలువైన భూమిని తక్కువ ధరకు కట్టబెట్టారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యవహారంపై కేశినేని నాని, కేశినేని చిన్ని మధ్య సోషల్ మీడియాలో మాటల యుద్ధం నడుస్తోంది. ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చిన్ని బినామీ కంపెనీ అని నాని ఆరోపించగా, బుద్దా వెంకన్న సైతం నానికి కౌంటర్ ఇచ్చారు. ఈ వివాదం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైం ది.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఉర్సా క్లస్టర్ భూముల కేటాయింపు వ్యవహారం కలకలంరేపుతోంది. ఏపీ ప్రభుత్వం రూ. 3,000 కోట్ల విలువైన భూమిని చాలా తక్కువ ధరకు ఇచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అసలు7 నెలల ముందు అమెరికాలో ప్రారంభించిన ఈ ఉర్సా క్లస్టర్ కంపెనీకి 60 ఎకరాల భూమి ఎలా కేటాయించారనే ప్రశ్నలు మొదలయ్యాయి. అయితే ఈ భూముల్ని దక్కించుకున్న ఉర్సా క్లస్టర్‌కు చెందిన ప్రమోటర్లు జూమ్ కాల్‌లో మాట్లాడి క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. తాము ఏపీ ప్రభుత్వం నుంచి తీసుకున్న భూమి విషయంలో తప్పుడు ప్రచారం జరుగుతోందని.. తాము ఎకరా భూమిని 99 పైసలకు తీసుకోలేదని తెలిపారు. ఆ భూమిని మార్కెట్ ధరలకే తీసుకున్నట్లు క్లారిటీ ఇచ్చారు. తమది కొత్తగా రిజిస్టర్ అయిన కంపెనీ అయినా.. తమ టీమ్‌లో అనుభవజ్ఞులైన సభ్యులు ఉన్నారని చెప్పుకొచ్చారు.ఈ ఉర్సా భూముల అంశంపై మాజీ ఎంపీ కేశినేని నాని.. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని టార్గెట్‌గా విమర్శలు చేశారు. ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎంపీ చిన్ని బినామీ కంపెనీ అంటూ ఎక్స్ వేదికగా ఆరోపణలు చేశారు కేశినేని నాని. అలాగే కేశినేని చిన్ని కొన్ని అక్రమాలు చేస్తున్నారంటూ మరోసారి టార్గెట్ చేశారు. దీంతో విజయవాడలో కేశినేని బ్రదర్స్ మధ్య సోషల్ మీడియా వార్ మొదలైంది. కేశినేని నాని ట్వీట్‌లకు తమ్ముడు కేశినేని చిన్ని ఘాటుగానే రిప్లై ఇచ్చారు. 'ఎన్టీఆర్ జిల్లా ప్రజలకు ముఖ్య గమనిక.సోషల్ మీడియా రోడ్ల మీద మతి భ్రమించి తిరుగుతున్న సైకో.చిప్పు దొబ్బి సోషల్ వాల్స్ పై కసి,పగ, ద్వేషంతో రగిలిపోతూ విజయవాడ అభివృద్ధిపై విషం చిమ్ముతున్న సైకో.స్పందించాల్సిన అవసరం లేదు. అప్రమత్తంగా ఉండండి' అంటూ చిన్ని కౌంటరిచ్చారు. అలాగే వైఎస్సార్‌సీపీ నేతలు చేస్తున్న విమర్శలకు కేశినేని చిన్ని కౌంటర్లు ఇస్తున్నారు.తాజాగా మరోసారి కేశినేని నాని విజయవాడ ఎంపీ చిన్నిని టార్గెట్ చేశారు.. మరోసారి ఉర్సా భూముల అంశాన్ని ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు. 'ఎవరు ఎన్ని జూమ్ మీటింగులు పెట్టి వివరణలు ఇచ్చినా నన్ను ఎవరు ఎన్ని బూతులు తిట్టినా చిప్ దో.. ది అన్నా సైకో అన్నా నో ప్రాబ్లెమ్ ఒకటైతే ఖాయం.. చఖఃూాూజశ్రీబర్వతేం..ఎఱఓుృస్త్ర అం టశీతే ఝశ్రీవ అంటూ మరోసారి ఆరోపణలు చేశారు. మరి కేశినేని నాని ట్వీట్‌కు చిన్ని ఎలా కౌంటరిస్తారో చూడాలి.

ముందు గులకరాయి.. ఇప్పుడు హెలికాప్టర్ డ్రామా: జగన్‌పై ఎంపీ కేశినేని ఫైర్

అన్నదమ్ముల మధ్య ట్వీట్ వార్ సంగతి ఇలా ఉంటే.. కేశినేని నానికి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కూడా కౌంటరిచ్చారు. 'అయ్యా కేశినేని నాని.. నీకు వీూ సీట్ ఇవ్వలేదని ముందు నీ తమ్ముడిపై ఏదో ఒక ఆరోపణలు చేస్తూనే ఉన్నావు. నాడు నీ సొంత తమ్ముడి భార్యపైన కేసు పెట్టావు. నేడు చంద్రబాబు గారు చేస్తున్న అభివృద్ధికి అడ్డుపడుతున్నావా?. కేశినేని శివనాథ్ గారి ఇంజనీరింగ్ క్లాస్ మెట్ కంపెనీకి ల్యాండ్ ఇవ్వకూడదు అని అడ్డుపడుతున్నావు. బ్యాంకులకు రుణాలు కట్టవలసి వస్తుందని కార్మికులకు జీతాలు చెల్లించవలసి వస్తుందని ట్రావెల్స్ బోర్డు తిప్పేసి, కొన్ని వేల కోట్లకి పంగనామం పెట్టిన నువ్వా ఇలాంటి నీతులు చెప్పుంది? . ఎవరెవరికి ఏం చెయ్యాలో, ఏ పరిశ్రమలను ఎలా తీసుకురావాలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి బాగా తెలుసు..! . మధ్యలో నీ ఉపన్యాసాలు వినే తీరిక, నీతో చెప్పించుకునేంత కర్మ చంద్రబాబు గారికి లేదు! . జగన్ పక్కన చేరావు అని ప్రజలు నిన్ను ఛీ కొట్టారు.. మర్చిపోయావా? . రాజకీయాలు నుండి దూరమయిపోతున్నా అని చెప్పి నేడు మళ్ళీ ఏం ఆశించి ఇలాంటి ట్వీట్లు పెడుతున్నావ్..?' ట్వీట్ చేశారు.

# ఏపీలో విచిత్రం.. ఒకేసారి పదోతరగతి పాసైన తండ్రీకూతురు, ఎన్ని మార్కులు వచ్చాయంటే




అమరావతి : ఆంధ్రప్రదేశ్ పదో తరగతి ఫలితాల్లో కాకినాడకు చెందిన ఎల్లా నేహాంజని 600/600 మార్కులు సాధించగా, పల్నాడు జిల్లాకు చెందిన పావనీచంద్రిక ప్రభుత్వ పాఠశాలల నుంచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిగా నిలిచింది. చిత్తూరు జిల్లాలో తండ్రీకూతురు ఒకేసారి టెన్త్ పాసయ్యారు. పార్వతీపురం మన్యం జిల్లాలో కవలలకు సమానంగా 582 మార్కులు రావడం విశేషం. ఫలితాల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఫస్ట్ డివిజన్‌లో ఉత్తీర్ణత సాధించారు.ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి ఫలితాలు వెల్లడయ్యాయి.. ఈసారి ఫలితాల్లో గతేడాది 86.69% ఉత్తీర్ణతతో పోల్చి చూస్తే ప్రస్తుతం అత్యధిక మార్కులు వచ్చిన వారి సంఖ్య పెరిగింది. కాకినాడకు చెందిన ఎల్లా నేహాంజని 600కు 600 మార్కులు వచ్చాయి. ఆరుగురు విద్యార్థులకు 599, మరో 14 మందికి 598 మార్కులు రావడం విశేషం. పల్నాడు జిల్లా ఒప్పిచర్ల జడ్పీ పాఠశాలకు చెందిన పావనీచంద్రిక 598 మార్కులు సాధించారు. అయితే ప్రభుత్వ పాఠశాలల నుంచి అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థినిగా చంద్రిక నిలిచింది. టెన్త్ ఫలితాల్లో ఎక్కువమంది విద్యార్థులు ఫస్ట్ డివిజన్‌లోనే ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 4,98,585 మంది పాసయితే.. వారిలో 4,01,597 (80.54%) మంది ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయ్యారు. అంటే 600 మార్కులకు గాను 360కి పైగా మార్కులు సాధించినట్లు లెక్క.చిత్తూరు జిల్లాలో టెన్త్ పరీక్ష ఫలితాల్లో విచిత్రమైన సీన్ కనిపించింది.. తండ్రీకూతురు ఒకేసారి పదోతరగతి పాసయ్యారు. రొంపిచెర్ల పాలెం వీధికి చెందిన బాకా ఇస్మాయిల్ ఆర్టీసీ కండక్టర్.. ఆయన కుమారుడు షబ్బీర్ 1995-96లో టెన్త్ క్లాస్ ఫెయిలయ్యారు. అయితే ఆయన తండ్రి ఇస్మాయిల్ కండక్టర్‌గా పనిచేస్తూ చనిపోగా.. ఈలోపు షబ్బీర్ కూడా ప్రమాదవశాత్తు దివ్యాంగుడిగా మారారు. తండ్రి ఆర్టీసీలో పనిచేస్తూ ప్రాణాలు కోల్పోవడంతో.. పదో తరగతి పాసయితే తనకు ఏదో ఒక ఉద్యోగం వస్తుందని షబ్బీర్ భావించారు. ఈ ఏడాది సదుంలో ఓపెన్ స్కూల్‌లో పరీక్షలు రాశారు. ఆయన కుమార్తె సమీనా రొంపిచెర్ల బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి పరీక్షలు రాసింది. టెన్త్ ఫలితాల్లో షబ్బీర్‌కు 319 మార్కులు రాగా, సమీనా 309 మార్కులు వచ్చాయి.షబ్బీర్ కుటుంబ పరిస్థితుల రీత్యా చదువు కొనసాగించలేకపోయారు.. ఆయన దినసరి కూలీగా పనులు చేస్తుండగా జరిగిన ప్రమాదంలో కాలు కోల్పోయారు. ఆయనకు ఇద్దరు పిల్లలున్నారు.. పెద్ద కుమార్తె సమీనా సాయంతో దాదాపు ఇరవై ఏళ్ల తర్వాత ఓపెన్ స్కూల్ విధానంలో షబ్బీర్ చదివి పదో తరగతి పాసయ్యారు.. దీంతో కారుణ్య నియామకం కింద ఆర్టీసీలో షబ్బీర్‌కు ఉద్యోగం వస్తుందని చెబుతున్నారు. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.అంతేకాదు పార్వతీపురం మన్యం జిల్లాలో మరో విచిత్రం జరిగింది. బలిజిపేట మండలం వంతరాంకు చెందిన బెవర శరణ్ కార్తికేయ, బెవర సింధు శరణ్య కవలలు కాగా.. ఇద్దరు కవలలకు సమానంగా మార్కులు రావడం విశేషం. వీరిద్దరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. అన్నాచెల్లెళ్లు 582 మార్కులు చొప్పున సాధించారు. వారి తండ్రి రాము న్యాయవాది. తల్లి ఉమ కేజీబీవీ ఉద్యోగిని.

# ఏపీలో స్కూల్, కాలేజీ విద్యార్థులకు శుభవార్త.. వేసవి సెలవుల్లోనూ ఉచితంగా, కీలక నిర్ణయం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కరువు ప్రాంత విద్యార్థులకు శుభవార్త తెలిపింది. వేసవి సెలవుల్లో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయనుంది. కేంద్రం నిధులు ఇవ్వకున్నా రాష్ట్ర ప్రభుత్వమే నిధులు వెచ్చిస్తుందని విద్యాశాఖ న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. కరువు ప్రాంతాల్లోని విద్యార్థులకు వేసవిలో భోజనం అందించాలని దాఖలైన పిల్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ నిర్ణయం కరువు ప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని కరువు ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో వేసవి సెలవుల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది.. కేంద్రం నిధులు విడుదల చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా నిధులు వెచ్చించి పథకాన్ని అమలు చేస్తామని విద్యాశాఖ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో పిల్‌ను హైకోర్టు కొట్టివేసింది.కరువు ప్రాంతాల్లోని విద్యార్థులకు వేసవిలో మధ్యాహ్న భోజనం అందించాలని కాకినాడకు చెందిన హెల్ప్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున కీతినీడి అఖిల్ శ్రీ గురుతేజ ఈ పిల్‌ను దాఖలు చేశారు. ఏపీ హైకోర్టులో పిల్ వేసింది. ఈ పిల్‌పై విచారణ సందర్భంగా ప్రభుత్వం ఈ విషయాన్ని కోర్టుకు తెలియజేసింది. ఈ విషయాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం నమోదు చేసింది. దీంతో కోర్టు పిల్‌ను పరిష్కరించింది.కరవు ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులకు వేసవి సెలవుల్లో కూడా మధ్యాహ్న భోజనం అందించాలని ప్రధానంగా ఆ పిల్‌లో కోరారు. జాతీయ ఆహార భద్రత చట్టం-2013 ప్రకారం పిల్లలకు పోషకాహారం ఉచితంగా పొందే హక్కు ఉందని పిటిషన్‌లో ప్రస్తావించారు. కరవు ప్రాంతాల్లోని విద్యార్థులకు వేసవిలో మధ్యాహ్న భోజనం అందించడం లేదన్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం-2013లోని సెక్షన్ 5 ను ప్రస్తావించారు.. ఈ మేరకు 8వ తరగతి వరకు లేదా 14 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు పిల్లలకు ఉచితంగా పోషకాహారం పొందే హక్కు ఉంది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 2024 మార్చి 16న జారీ చేసిన జీవో ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఆరు జిల్లాల్లోని 87 మండలాలను కరువు ప్రాంతాలుగా గుర్తించిన విషయాన్ని ప్రస్తావించారు. అయితే, 2024-25 ఆర్థిక సంవత్సరానికి 'పీఎం పోషణ్' పథకం కింద మధ్యాహ్న భోజనం అందించడం లేదన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా నంద్యాల, అనంతపురం, కర్నూలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం జిల్లాల విద్యాధికారులను వివరాలు కోరగా, వేసవి సెలవుల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయడం లేదని వారు సమాధాన మిచ్చారు అన్నారు. కరవు ప్రాంతాల్లో కూడా దీనిని అమలు చేయాలనే నిబంధన లేదని వారు చెప్పారన్నారు.వేసవి సెలవుల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమం అమలు చేయక పోవడం 'పీఎం పోషణ్' మార్గదర్శకాలు, 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించడమేనన్నారు. అందుకే వేసవి సెలవుల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కొనసాగించేలా ఆదేశించాలని కోరారు.. ఈ మేరకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని కోర్టుకు తెలిపింది.

# వేటాడి వేటాడి.. మట్టిలో కలిపేస్తాం! పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధాని మోదీ మాస్ వార్నింగ్!

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిహార్ చేరుకున్నారు. ఈరోజు ఆయన మధుబనిలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా బహిరంగ సభలో ప్రసంగించారు. పహల్గామ్ దాడి తర్వాత ప్రధాని మోదీ తొలిసారి ఇక్కడకు వచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొదట పహల్గామ్‌లో మరణించిన వారికి నివాళులు అర్పించి, ఆ తర్వాత తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడిని ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. ఇది పర్యాటకులపై కాదు.. ఇది దేశంపై దాడి అని అన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని మట్టిలో కలిపే సమయం వచ్చింది. నిందితులకు ఊహించిన దానికంటే ఎక్కువ శిక్షే పడుతుంది. ఉగ్రవాదులను వదిలిపెట్టేది లేదు. న్యాయం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆ తర్వాత బిహార్లో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడుతూ.. వివాదాల పరిష్కారంలో భూమి పత్రాల డిజిటలైజేషన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. స్వతంత్రం తర్వాత దేశానికి కొత్త పార్లమెంట్ భవనం వచ్చిందని, 30 వేల కొత్త పంచాయతీ భవనాలు కూడా నిర్మించినట్లు వెల్లడించారు.గ్రామ పంచాయతీలకు నిధులు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత, ఇది గ్రామాల అభివృద్ధికి దారితీసిందని అన్నారు. అంతకంటే ముందు.. ప్రధాని మోదీకి బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఘన స్వాగతం పలికారు. ప్రధాని మోదీ తర్వాత సీఎం నితీష్ మాట్లాడుతూ.. పంచాయతీల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించామని సీఎం నితీష్ కుమార్ అన్నారు. ప్రగతి యాత్ర ద్వారా ఇటీవల బిహార్‌లో జరిగిన పనులను పరిశీలించామని ఆయన అన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో బిహార్‌లో అనే అభివృద్ధి కార్యక్రమాలు జరిగినట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం రోడ్డు పథకం, వరద నియంత్రణ, ఆరోగ్యం కోసం పెద్ద ప్రకటనలు చేసింది. మఖానా బోర్డును ప్రకటించారు. ప్రతిపక్ష పార్టీ గురించి వ్యాఖ్యానిస్తూ, అది చాలా గందరగోళంగా మారిందని, మనం ఎప్పటికీ దానితో ముందుకు సాగలేమని సీఎం నితీష్ అన్నారు. అనంతరం బిహార్‌లో రూ.869 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ప్రజలకు ఇళ్ల తాళాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందజేశారు.

# తెల్లగా పొంగుతుంది కల్లు అనుకుని తాగితే జీవితం కల్లాస్..!

హైదరాబాద్: తెల్లటివన్నీ పాలు కాదు.. ఇది తెలిసిన ముచ్చటే. ఇప్పుడు తెలుసుకోవాల్సిన ముచ్చట ఏంటంటే.. తెల్లగా నురగలు కక్కేదంతా కల్లు కాదు. అది మిమ్మల్ని మంచాన పడేసే, మరణ శాసనం రాసే విషం కూడా కావొచ్చు..! ఎండాకాలం కాస్త చలువ చేస్తోందని కల్లు తాగితే.. బతుకు షెడ్డూకే అన్నట్లుగా తయారైంది ప్రస్తుత పరిస్థితి. తెలంగాణలో కల్తీ కల్లు ప్రవాహం.. విచ్చలవిడిగా సాగుతోంది. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నా కొన్ని ప్రాంతాల్లో అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.తెలంగాణలో ప్రధానంగా మూడు రకాల కల్లు అందుబాటులో ఉంటుంది. తాటి, ఈత, ఖర్జూర చెట్ల నుంచి కల్లు తీస్తారు. చెట్ల నుంచి సహజంగా ఉత్పత్తయ్యే కల్లుతో సమస్య ఏం లేదు. కానీ కొందరు రసాయనాలు ఉపయోగించి.. కృత్రిమంగా కల్లు తయారు చేస్తున్నారు. ముఖ్యంగా పెద్దగా నగదు ఖర్చు పెట్టలేని పేదలే కల్లు తాగుతూ ఉంటారు. అలాంటివారు కల్తీ కల్లు తాగి చిత్రవిచిత్రమైన లక్షణాలతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో జోరుగా 'కల్తీ' కల్లు మాఫియా రెచ్చిపోతోంది. మోతాదుకు మించి రసాయనాలు కలిపి తయారు చేస్తున్న ఈ కల్లును తాగుతున్న అమాయక కూలీలు, పేదలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఎప్పటికప్పుడు కల్లు అమ్మకాలపై తనిఖీలు నిర్వహించి పరీక్షలు నిర్వహించాల్సిన తెలంగాణ అబ్కారీ శాఖలో కొందరు అధికారులు వారిచ్చే ముడుపులు పుచ్చుకుని నోరు మెదపడం లేదనే ఆరోపణలున్నాయి.రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 30కి పైగా కల్లు దుకాణాలు నడుపుతున్నారు. కొంత మంది వ్యాపారులు.. రసాయనాలతో కల్లు తయారు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో క్లోరోహైడ్రేట్, డైజోఫామ్, ఆల్ప్రాజోలమ్, వైట్ పేస్ట్ వంటి ప్రమాదకరమైన రసాయణాలను వినియోగించి కల్తీ కల్లును తయారు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఈ కల్తీ కల్లు తాగి శేరిలింగంపల్లి పరిధిలో వందల సంఖ్యలో అనారోగ్యానికి గురయ్యారు.ఇటీవల ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కల్తీ కల్లు తాగి పలువరు ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై మీడియాలో వరుస కథనాలు రావడంతో.. రాష్ట్రవ్యాప్తంగా కల్తీకల్లు మూలాలపై యాక్షన్ మొదలు పెట్టింది అధికార యంత్రాంగం. అయితే రాష్ట్రమంతా కల్లు దుకాణాల్లో ఎక్సైజ్ అధికారులు శాంపిల్స్ సేకరించినా.. శేరిలింగంపల్లి ఎక్సైజ్ అధికారులు మాత్రం ఇంత పెద్ద అంశాన్ని లైట్‌గా తీసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. స్టేషన్ సీఐ సెలవులో ఉండటంతో ఎస్ఐలే బాసులుగా మారిపోయారు. తాము చెప్పిందే చట్టం అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. ఇంచార్జ్ సీఐను సైతం పక్కనబెట్టి వారే పెత్తనం సాగిస్తున్నారని ఎక్సైజ్ శాఖలోనే చర్చ జరుగుతుంది.ఇంతమంది ప్రాణాలు ప్రమాదంలో ఉన్నా శేరిలింగంపల్లి ఎక్సైజ్ అధికారులు కల్తీ కల్లును ఎందుకు సీరియస్‌గా తీసుకోవడం లేదు..? తరచుగా తాము శాంపిల్లు సేకరిస్తామని చెబుతున్న అధికారులు.. ఎన్ని షాపులపై కేసులు పెట్టారో తెలుపమంటే మాత్రం.. తప్పించుకుంటున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు ఈ అంశంపై కలగజేసుకుని.. క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకుని.. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# అక్కా! నువ్వు చల్లగుండాలె.. ఎండలో వీరు చేసే పని చూస్తే సలాం కొట్టాల్సిందే

హైదరాబాద్: మండుతున్న ఎండలతో ప్రయాణం చేయాలంటేనే వనికి పోతుంటాం. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణం చేస్తే వేసవి తాపానికి తట్టుకోలేకపోతాం. చల్లని పానీయం గ్లాసు చేతికందితే అప్పటిదాకా అనుభవించిన వేసవితాపం క్షణంలో చల్లార్చవచ్చు. గ్లాసుపైన గ్లాసు కడుపునిండేంత చల్లటి పానీయం దొరికితే అంతటి మహాభాగ్యం ఉంటుందా.? కానీ ఈ రహదారిపై ప్రయాణించే వాహనదారులకు చల్లటి మహాభాగ్యం అందుతోంది. నల్లగొండ జిల్లా మీదుగా అద్దంకి మార్కెట్ పల్లి రహదారి వెళ్తోంది. ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మిర్యాలగూడ మండలం శెట్టి పాలెం వద్ద ఈ హైవేపై గత 30 ఏళ్లుగా వాహనదారులకు ఓ ఫిల్లింగ్ స్టేషన్ సేవలందిస్తోంది. మనం బతుకుతూ ఇతరులకు కొంత సేవ చేయాలి అనే సూత్రాన్ని ఈ స్టేషన్ నిర్వాహకులు అమలు చేస్తున్నారు. ఎండల్లో ప్రయాణికులు వడదెబ్బకు గురికాకుండా అల్లం, జీలకర్ర వేసిన చల్లని మజ్జిగ ఉచితంగా అందిస్తున్నారు. ఈ పెట్రోల్‌బంక్‌లో వాహన దారులకు, ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నారు.మొక్కుబడిగా కాకుండా రోజుకు 30 కిలోల పెరుగులో జీలకర్ర, అల్లం, పచ్చిమిర్చి, ఉల్లిపాయలు, కొత్తిమీర, పూదీనా కలిపి మజ్జిగ చేసి పెట్రోల్‌బంకులోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ పంపిణీ చేస్తున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పంపిణీ చేస్తూ అందరి కడుపులను చల్ల బరుస్తున్నారు. ఇందుకోసం అదనంగా ముగ్గురు సిబ్బందిని కూడా నియమించారు. ఈ రహదారిపై ప్రయాణించే వాహనదారులు ఈ ఫిల్లింగ్ స్టేషన్ కు రాగానే నిర్వాహకులు అందించే చల్లటి మజ్జిగను తాగి వేసవి తాపం నుంచి ఉపశమనం పొందుతున్నారు. ఈ బంక్ నిర్వాహకులు చల్లటి మజ్జిగతో అందరి కడుపులను చల్లబరుస్తున్నారు. ఈ చల్లటి మజ్జిగను వాహనదారులకు కొన్నేళ్లుగా పంపిణీ చేస్తున్నడంతో బంకు నిర్వాకుడికి చల్ల వెంకటేశ్వర్లు అనే పేరు కూడా వచ్చింది. ఈ బంకులో చల్లటి మజ్జిగను తాగిన వాహనదారులు మాత్రం నిర్వాహకులకు ధన్యవాదాలు చెబుతున్నారు. వడదెబ్బ నుండి కాపాడే ప్రయత్నం చేస్తున్నందుకు చేతులెత్తి నమస్కరిస్తున్నారు.

సేవా కార్యక్రమంగా భావిస్తున్నా..

వ్యాపారంలో లాభార్జనే కాకుండా దేవుళ్ళుగా భావించే వినియోగదారులకు కూడా కొంత సేవ చేయాలని సూత్రాన్ని మా తాత, తండ్రుల నుంచి మాకు అలవడిందని బంకు నిర్వాహకుడు వెంకటేశ్వర్లు చెబుతున్నాడు. కరోనా రెండేళ్ల సమయంలో తప్ప 15 ఏళ్లుగా బంక్‌లో మజ్జిగ పంపిణీ చేస్తున్నామని, ముగ్గురు అదనపు సిబ్బందిని నియమించి మజ్జిగను పంపిణీ చేయిస్తున్నామని చెప్పారు. రోజుకు రూ.5 వేల వరకు ఖర్చు వస్తోందని, తోటివారికి సేవ చేస్తునన్న సంతృప్తి మిగులుతోందని వెంకటేశ్వర్లు చెబుతున్నారు.

# అద్భుతం చేసిన హైదరాబాద్ డాక్టర్లు.. రోగి సొంత కిడ్నీని శరీరంలో మరో చోట అమర్చి..

హైదరాబాద్: ఆస్పత్రికి వచ్చిన వృద్ధుడికి 2023లో వేరేచోట కిడ్నీల్లో రాళ్లు తీయడానికి మామూలు ఆపరేషన్ చేశారు. ఆ తర్వాత అతడి మూత్రనాళాలు పూర్తిగా పూడుకుపోయాయి. దాంతో క్రియాటినైన్ ప్రమాదకర స్థాయిలో పెరిగిపోయి.. విపరీతమైన నొప్పి, తరచు జ్వరంతో ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడింది. కిడ్నీలు రెండూ పాడైపోవడంతో తాత్కాలికంగా అతడికి ట్యూబులు (నెఫ్రోస్టమీలు) అమర్చి బయటి నుంచి యూరిన్ పంపేవారు. పలు రాష్ట్రాలు తిరిగినా ఏ హాస్పిటల్ చేర్చుకోకపోవడంతో చివరకు హైదరాబాద్ వచ్చారు. పూర్తి స్థాయి పరీక్షలు చేసిన తర్వాత.. అతడి మూత్రనాళాలు చాలావరకు పూడుకుపోయినట్లు నిర్ధారించారు. ఇది చాలా అరుదైన.. సమస్యాత్మ పరిస్థితి అని ఓ అవగాహనకు వచ్చారు.కుడివైపు కిడ్నీ కోసం డాక్టర్లు ముందుగా అతడి సొంత అపెండిక్స్ తీసుకుని, పూడుకుపోయిన మూత్రనాళానికి బదులు దాన్ని అమర్చారు. అపెండిక్స్ కూడా మూత్రనాళం పరిమాణంలోనే ఉంటుంది. రోబోటిక్ ఆపరేషన్‌తో దీన్ని మార్చారు. ఇది చాలా అరుదుగా చేసే చికిత్స. దీన్ని అపెండిక్స్ ఇంటర్‌పొజిషన్ అంటారు."మూత్రనాళం బాగా పూడిపోఉయినప్పుడు దాన్ని బాగుచేయడానికి ఇది అత్యంత సృజనాత్మకమైన, మినిమల్లీ ఇన్వేజివ్ పద్ధతి. సాధారణంగా ఇలా చేయరు. కానీ ఈ రోగి కేసులో ఇదే సరైన పరిష్కారం" అని ఏఐఎన్‌యూలోని సీనియర్ కన్సల్టెంట్ రోబోటిక్ సర్జన్,యూరాలజిస్ట్ డాక్టర్ సయ్యద్ మహ్మద్ గౌస్ తెలిపారు. ఈ చికిత్స అనంతరం అతడి కుడి కిడ్నీ బాగుపడింది. దాంతో బయట అమర్చిన ట్యూబులను తీసేశారు.



**సొంత కిడ్నీ మార్పిడి ఇలా..**

రెండు నెలల తర్వాత అతడి ఎడమవైపు కిడ్నీ ఇంకా అలాగే ఉంది. అపెండిక్స్ కుడివైపే ఉంటుంది కాబట్టి రెండోవైపు పేగులను తీసి అమర్చవచ్చు. కానీ, అందులో ఈ వృద్ధుడికి సమస్యలు ఉండడంతో అత్యంత అరుదైన పరిష్కారాన్ని డాక్టర్లు ఎంచుకున్నారు. అదే.. సొంత కిడ్నీనే మార్చడం.ఈ సంక్లిష్టమైన చికిత్సలో.. రోగి ఎడమ కిడ్నీని రక్తనాళాలతో కలిపి తీశారు. తర్వాత దాన్ని కొంత కింది భాగంలో అమర్చారు. తద్వారా పాడైన మూత్రనాళాన్ని బైపాస్ చేసి, బాగున్న భాగంలోంచి మూత్రం వెళ్లేలా చేశారు."సొంత కిడ్నీ మార్పిడి అనేది చాలా పెద్ద ఆస్పత్రుల్లోనే చేస్తారు. ఇది చిట్టచివరి పరిష్కారం. చాలా కచ్చితత్వంతో చేయాల్సిన శస్త్రచికిత్స. అతడి శరీరంలోనే అతడి కిడ్నీకి వేరే ఇల్లు ఇచ్చాం" అని కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ విజయ్ మద్దూరి తెలిపారు.ఇప్పుడా బెంగాలీ వృద్ధుడు పూర్తి సాధారణ స్థితికి చేరుకున్నారు. కిడ్నీలు బాగా పనిచేస్తున్నాయి, క్రియాటినైన్ స్థాయి సాధారణంగా ఉంది. నొప్పి, ఇతర సమస్యలూ తగ్గిపోయాయి."ఈ కేసు వైద్యపరంగా ఓ సరికొత్త విజయం. రెండు కిడ్నీలను కాపాడేందుకు రెండు విభిన్న రకాల, అత్యాధునిక శస్త్రచికిత్సలు చేశాం. ఒకదాంట్లో అపెండిక్స్‌ను ఉపయోగించగా, మరోదాంట్లో సొంత కిడ్నీనే మార్చారు. ఇప్పటివరకు ప్రపంచంలో ఇలా చేసినవాటిలో విజయవంతం అయినవే చాలా తక్కువ" అని ఏఐఎన్‌యూ ఆస్పత్రి ఎండీ డాక్టర్ సి.మల్లికార్జున తెలిపారు.ఈ శస్త్రచికిత్సల్లో డాక్టర్ తైఫ్ బెండెగెరి కూడా పాల్గొన్నారు. రెసిడెంట్ వైద్యులు డాక్టర్ కార్తీక్, డాక్టర్ ఆసిత్ సాయపడ్డారు.

# ఉగ్రదాడి ఎదుట కల్మా చదివి ప్రాణాలతో బయటపడ్డ హిందూ ప్రొఫెసర్..!



న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మృతి చెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ పాకిస్థాన్ పై 5 సంచలన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్ పై రివెంజ్ తీసుకోవాలని ప్రణాళికలు రచిస్తోంది. అయితే ఇప్పుడు ఓ ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. పహల్గాం ఉగ్రదాడిలో కల్మా చదివి ఓ హిందూ ప్రొఫెసర్ చాలా తెలివిగా తప్పించుకున్నారు. ఈ విషయాన్ని ఆయనే మీడియాకు వివరించారు. ఆయన మాటలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.పహల్గాం ఉగ్రదాడి సమయంలో టెర్రరిస్టులు ఏరికోరి మారణహోమం జరిపారు. కేవలం పురుషులనే హతమార్చారు. అది కూడా హిందువా లేదా అడిగి.. అనుమానం వచ్చినవారి దుస్తులు విప్పి మరీ చంపేశారు. ఉగ్రవాదులు మతం అడిగినప్పుడు ముస్లిం అని చెబితే కల్మా చదవమన్నట్లు వార్తలు వచ్చాయి. అలా ముస్లిం అని చెప్పి.. తెలివిగా కల్మా చదివే గుంపులో చేరి ప్రాణాలతో బయటపడ్డారు ఓ ప్రొఫెసర్. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్ అవుతోంది.

**ఏం జరిగింది..?**

అసోంకు చెందిన దేబాశిష్ భట్టాచార్య.. రాష్ట్రంలోని అసోం యూనివర్సిటీలో అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే వేసవి ట్రిప్ లో భాగంగా తన కుటుంబంతో కలిసి కాశ్మీర్ లోని పహల్గాం అందాలను చూసేందుకు అక్కడికి వెళ్లారు. అయితే వాళ్లు పహల్గాంలో సేదతీరుతున్న సమయంలోనే ఉగ్రవాదులు మారణహోమం ప్రారంభించారు. ఒక్కసారిగా ఆ కుటుంబానికి ఏం చేయాలో అర్థం కాలేదు. ఇంతలో ఓ ఉగ్రవాది తన దగ్గరకు వచ్చినప్పుడు కల్మా చదువుతున్న గుంపులో తాను కూడా చేరానని.. అలా కల్మా చదువుతున్నట్లు నటించి తన ప్రాణాలను కాపాడుకున్నానని దేబాశిష్ భట్టాచార్య తెలిపారు." నేను చెట్టు కింద నా కుటుంబంతో కలిసి నిద్రిస్తున్నా. అప్పుడు కొంత దూరంలో ప్రజలు కల్మా చదవడం నేను గమనించాను. నాకు వారి మాటలు వినిపిస్తున్నాయి. వెంటనే నేను కూడా ఆ గుంపులో చేరి కల్మా చదివాను. అప్పుడు ఓ ఉగ్రవాది నా వద్దకు వచ్చి నా వెనక ఉన్న వ్యక్తి తలపై గన్ తో కాల్చేశాడు. తర్వాత నా దగ్గరకు వచ్చి నువ్ ఏం చేస్తున్నావ్ అని అడిగాడు. నేను బిగ్గరగా కల్మా చదివాను. దాంతో ఆ టెర్రరిస్టు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. వెంటనే నేను లేచి నా భార్య, కుమారుడి వద్దకు వచ్చి వారిని తీసుకుని పరిగెత్తాను. అలా రెండు గంటలపాటు అడవిలో నడుస్తూ ఉన్నాం. అలా వెళ్లాక చాలా సేపటికి హార్స్ రైడర్ కనిపించాడు. అతని సాయంతో హొటల్ కు వెళ్లిపోయాం" అని దేబాశిష్ భట్టాచార్య జరిగిన ఘటనను వివరించారు.

# వైట్, పింక్ కలర్ లో వికసిస్తూ పర్యాటకులను ఆకర్షిస్తోన్న బ్రహ్మ కమలం పువ్వులు..

న్యూఢిల్లీ : తమిళనాడు కొడైకెనాల్‌లోని ఉగార్టే నగర్ ప్రాంతంలోని జాన్ కెన్నెడీ ఇంటి టెర్రస్ గార్డెన్‌లో రాత్రిపూట మాత్రమే వికసించే అరుదైన నిషా కాంతి (బ్రహ్మ కమల) పువ్వులు వికసిస్తున్నాయి. తెలుపు, గులాబీ రంగుల్లో వికసించే ఈ పూలు సువాసనతో నిండి సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. ఇవి ఔషధ గుణాలను కలిగి ఉంటాయని.. జ్వరం, జలుబు, ఉబ్బసం వంటి వ్యాధుల నివారణ కోసం ఉపయోగించబడుతున్నాయని చెబుతారు. రాత్రి వికసించిన కొన్ని గంటల తర్వాత మళ్ళీ మొగ్గలుగా మారే ఈ పువ్వులను ప్రజలు భక్తిశ్రద్ధలతో పుజిస్తారు. మొక్క దగ్గర దీపాలు వెలిగిస్తారు. పర్యాటకులు ఈ పువ్వులను చూసి ఆనందిస్తున్నారు. వాటి దగ్గర ఫోటోలు తీసుకుంటున్నారు.



టెర్రస్ తోటలో సాయంత్రం వికసించే పువ్వులు

కొడైకెనాల్‌లోని ఉగార్టే నగర్ ప్రాంతంలో నివసించే జాన్ కెన్నెడీ తన ఇంటి పైకప్పు తోటలో నిషాకాంతి అని పిలువబడే అరుదైన బ్రహ్మ కమలం మొక్కలను పెంచుతున్నాడు. ఈ పువ్వులు తెల్లని రంగులో ఉంటాయి, చాలా అందంగా ఉంటాయి. ఇవి కాక్టస్ కుటుంబానికి చెందినవని.. వీటి కాండాలను కత్తిరించి మళ్ళీ భూమిలో పాతిపెడితే మొక్కలు పెరుగుతాయని చెబుతున్నారు. ఈ పువ్వులు దాదాపు 10 మీటర్ల వరకూ తమ సువాసనను వ్యాపింపజేస్తాయి. ఈ సంవత్సరానికి ఒకసారి మాత్రమే వికసించే ఈ అద్భుత పుష్పం ఆకు నుండే వికసిస్తుంది.

పువ్వులతో ఔషధ ఉపయోగాలు : బ్రహ్మ కమలం వికసించే కాలంలో.. ఎంతో మంచి సువాసన వస్తుంది. ఈ పువ్వులు వికసించి కొన్ని గంటల్లోనే మొగ్గలుగా మారుతాయి. ఆ సమయంలో, మీరు ప్రజలు దీపాలు వెలిగించి వాటిని పూజించడం చూడవచ్చు. ఈ పువ్వులు వికసించే సమయంలో స్థానికులు, పర్యాటకులు ఈ అరుదైన దృశ్యాన్ని చూడటానికి, ఫోటోలు తీసుకోవడానికి వస్తారు. తెలుపు, గులాబీ రంగుల్లో వికసించే ఈ పూలు చూపరులకు కొత్త అనుభూతిని కలిగిస్తాయి.

వేసవి రద్దీ : వేసవి సెలవుల కోసం దేశం నలుమూలల నుంచి పర్యాటకులు ప్రస్తుతం కొడైకెనాల్‌కు తరలివస్తున్నారు. మోయిర్ పాయింట్, బ్రయంట్ పార్క్, పైన్ ఫారెస్ట్, స్టార్ లేక్ వంటి ప్రదేశాల్లో పర్యాటకుల సందడి నెలకొంది. ముఖ్యంగా శని, ఆదివారాల్లో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంది.

ప్రకృతితో కలిసి జీవించడం ఒక బహుమతి : పశ్చిమ కనుమల ఆలింగనంలో ఉన్న కొడైకెనాల్, చల్లని వాతావరణం, ఉప్పొంగే జలపాతాలు, బోటింగ్, సైక్లింగ్ ,గుర్రపు స్వారీ , ఆధునిక సౌకర్యాలతో హొటళ్ళు, రెస్టారెంట్లతో అన్ని వయసుల వారికి ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించే పర్యాటక కేంద్రం. ఈ పచ్చని పర్వత నగరంలో బ్రహ్మ కమలాల అద్భుత వికసనం కూడా పర్యాటకులను ఆకర్షించే ఒక ప్రత్యేక ఆకర్షణగా మారింది.

# WAVES 2025: Redefining global media diplomacy

WAVES weaves together storytelling, technology and international cooperation to reshape the global media and entertainment. This summit marks a decisive leap into a future where India leads with innovation, cultural capital and strategic foresightCome May 1st, India has truly arrived with the WAVES Entertainment Summit being held in Mumbai from 1st to 4th of May 2025. The summit echoes the vision envisaged in 2019 by PM Modi in his speech at the inauguration of the National Museum of Indian Cinema; highlighting Indian cinema as a powerful medium of global outreach and soft power, calling it a “silent force” that shapes global perceptions and connects cultures. He emphasised cinema’s potential to promote film tourism, inviting international filmmakers to explore India’s diverse landscapes. The design of WAVES is an unusual convergence of like-mindedness of M&E stakeholders; individuals or institutions that think alike in carving out a landscape that will be suited for the global fraternity responsible for creating content and its consumption. WAVES 2025 brings a bold new phase of soft power diplomacy, focusing on transformative and technology-driven partnerships. Innovation in this segment is bound to create a new buzz for foreign policy tie-ups, carried forward on the wings of emerging tools such as Artificial Intelligence (AI), Virtual Reality (VR), and immersive content ecosystems. The diverse participation at WAVES will open unprecedented avenues for multilateral cooperation and dialogue across critical areas of knowledge sharing, media engagement, storytelling ecosystems, and digital co-productions. It provides India with an unparalleled opportunity to assert global leadership in the creative domain; by fusing its creativity quotient, strategic foresight, and cultural capital into a soft power matrix that fosters goodwill and purposeful international collaboration.At the heart of WAVES 2025 lies its evocative tagline: “Connecting Creators, Connecting Countries”, a bold declaration of India’s intent to reposition itself as a global M&E powerhouse. As a summit that seeks to reimagine communication diplomacy, one of its most awaited outcomes is the WAVES Declaration, a visionary charter that could reshape the media discourse globally.Rarely has a platform attempted to knit together creativity, business, leadership, and soft power into a cohesive global identity. But WAVES seeks to do just that, with a Global Media Dialogue, a declaration of shared values, and a structured roadmap for the M&E industry that reflects the ethos of a borderless, tech-enabled, creatively interconnected world. The declaration will place communication-clear, coherent, and collaborative-at the centre of a new global information order, founded on equity, access, equality, and participation.WAVES has quietly but effectively given a new meaning to soft power diplomacy wherein all constituents that create charisma associated with knowledge sharing and storytelling play a critical role in bilateral or multilateral cooperation. It would be appropriate to mention that diplomacy will adorn new wings of change based on creativity, innovation and the spirit of collaboration. WAVES will truly be the “Mahakumbh” of ideas, opportunities, experiences and knowledge sharing.The philosophical underpinning of WAVES 2025 can be distilled into the 7 Cs of Communication: Clarity, Conciseness, Concreteness, Correctness, Coherence, Completeness, and Courtesy. These seven pillars not only ensure effective storytelling but serve as diplomatic principles guiding cross-border media collaboration. They offer a timeless framework as we enter an era where communication is the new currency of power, diplomacy, and development.With narratives shaping geopolitics, trade, and international perception, there is a pressing need for a Global Media Charter, a binding commitment from nations to protect freedom of creative expression, foster diverse storytelling, and ensure ethical media practices. WAVES 2025 can be the birthplace of this transformative shift. In a world increasingly governed by digital influence and algorithmic reach, a unified declaration will help navigate the ethical dilemmas of deepfakes, information disorder, and cultural homogenisation. It’s not just about content anymore; it’s about cultural continuity, technological responsibility, and global unity through creative collabor ation.WAVES isn’t just about short-term buzz, it’s about building something lasting. It understands that media and entertainment (M&E) isn’t a quick fix but a long-term strategic play.

# Reclaiming our humanity: A call to connection in a fragmented world

Amid global turmoil, Danish explorer Thor Pedersen’s journey to every country without flying stands as quiet proof that kindness and shared humanity endure — even in the unlikeliest places. It’s a story of contrast, conviction, and hopeSeptuagenarian Dr Iain McGilchrist, a world-renowned philosopher, psychiatrist and neuroscientist, recently addressed a symposium titled The Future of Humanity, where he delved into some of the most pressing questions at the heart of our existence-the existence of what is good, beautiful, and true. Reflecting on his lifetime, he observed that these fundamental transcendental values have been increasingly sidelined, decried, debased, and even destroyed. “It is not just that we are distracted from the truth,” he noted, “but we demand protection from it, lest it hurt us-in case life itself hurts us.”This observation resonates deeply in a world increasingly perceived as unkind, unfeeling, and unconcerned, where the very essence of humanity-compassion, love, and concern-seems to be vanishing at an alarming rate.In our hyper-competitive socio-political environment, every sphere of life-familial, social, professional, and spiritual-is under strain. Systems meant to support them are collapsing. Yet amid this bleakness, glimmers of hope remain. One such beacon is a traveller’s journey-marked by twists, encounters, and insights, offering a powerful affirmation of the human spirit.Take the journey of Thor Pedersen, a Danish explorer. Thor is the only person in history to travel to every country in the world without flying. Between 2013 and 2023, he visited over 200 nations-India being his 168th-using only ships, trains, buses, and other ground or sea-based transport. His journey was more than a feat of endurance; it became a profound exploration of humanity, transcending borders, cultures, and beliefs.At the heart of his experience lay a simple truth: “People are just people.” Wherever he went, he met ordinary people living ordinary lives-finding joy in food, music, and sports, and valuing safety and stability over political and religious divides. Across



every border he crossed, he was met with kindness and generosity. Strangers offered him meals, shelter, contacts, translations, or simply a smile when he needed it most-true to the spirit of our shared humanity.His realisation deepened when he observed: “If we reduce people to numbers and statistics, we create distance and lose empathy. Divide and conquer is an age-old strategy, and it works well-but at what cost? We can keep dividing the world until, eventually, we all sit alone.”However, the Danish globetrotter’s voyage was not without challenges. He encountered a few unpleasant incidents and individuals along the way, threatened by drunk, armed, and hostile men, battling cerebral malaria, and being held at gunpoint. While all this, however, did not dishearten him, we are reminded of Gandhiji’s profound words: “You must not lose faith in humanity. Humanity is like an ocean; if a few drops of the ocean are dirty, the ocean does not become dirty.”

Thor’s journey, devoid of privilege and elitism-underscores vital truths:

a) Even if gentleness and kindness seem to be in decline, they continue to thrive quietly at the grassroots.

b)Though humanity struggles to find its rightful place in a world consumed by the relentless pursuit of power, pleasure, and profit, it is not lost - only marginalised.

c) As we glamorise wealth, we risk losing the very qualities that define us as human-compassion, care, and cooperation.History bears witness to countless individuals who, in moments of crisis, be it accidents, tragedies, or desperate need - step forward uninvited, saving lives and rekindling faith in humanity. Though often overlooked, their actions quietly pull humanity back from the brink.That said, the world remains enmeshed in grave, interconnected crises-war, inequality, poverty, climate change-all demanding collective will. Sadly, world leaders, despite their promises, continue to ignore the catastrophic plight of millions. As they routinely gather to design an ostensibly better future, they remain either unable or unwilling to respond-revealing not just a failure of meaningful action, but a failure of intent.

Grim Realities

For long, we have viewed the world as manipulable and controllable-ripe to be bent to our will. Therefore, few doubt that many crises plaguing our world are not mere accidents of fate or unavoidable circumstances; they are often the deliberate outcomes of power-driven agendas. Fueled by greed, ruthless self-interest, and an insatiable thirst for domination, these forces ignite brutal conflict, widespread deprivation, environmental devastation, racism, and religious extremism-creating a reality steeped in suffering and division.Poverty, an affront to human dignity, heightens vulnerability to abuse. Tied to climate change, it’s set to intensify-new research led by Dr Timothy Neal (University of New South Wales) warns the average person could be 40% poorer if global temperatures rise by 4°C.Shockingly, those who hold power-whether in struggling countries, developing economies, or even the most developed nations-have often abandoned humanity as the foundation of governance. Opportunistic toxic politics and hybrid forms of authoritarianism continue to destroy the sacred ground of human dignity, pushing aside the cardinal principle that must guide all leadership: People Over Everything.Even the COVID-19 crisis-exposing vulnerabilities and inequities-failed to instil lasting solidarity. Human dignity remains dispensable.What of more grim realities? According to the Geneva Academy, more than 45 armed conflicts are currently raging across the Middle East and North Africa. Africa follows closely, with over 35 non-international armed conflicts (NIACs). Asia remains a battleground for 19 such conflicts, while Europe contends with seven.Bleak as it may seem, this is a call to action-one urging us to deepen our commitment to humanistic values, where every life is worthwhile, wanted, and welcomed.While it may be simplistic to expect everything to align perfectly with the humanistic way, it is crucial to recognise the deeper causes of suffering, distress, and anguish within the fabric of human society-locally, nationally, and globally. In an age of deep disillusionment, we must remember: the world is not merely a map of borders, but a shared home.As Professor Harvey Whitehouse of Oxford reminds us: “Remembering that we are all related and experience many of the same challenges could be the key to solving global problems-from intergroup conflicts to poverty and the climate crisis.”What kind of world do we want to live in? If we fail to address this, we risk sliding into a soulless existence-a world full of people, yet empty of humanity. We may exist, but we will not truly live. The degradation of humanity is not inevitable. Though messiness and imperfection are part of what makes us human, it is in our ability to reclaim substantive conversation and enrich our relationships, based on humanistic virtues. Our hearts and minds-feeling, willing, knowing, sensing-must not grow numb to the suffering that surrounds us. We must not be swayed by eloquent words, empty rhetoric, or the shallow display of symbolism. Only through real, tangible action can we reclaim what is slipping away-the very essence of our shared humanity.The imperative of our times: Reawakening our humanity — Embracing what matters most-People, planet, and our shared future.

# Ahead Of Crucial AIADMK Meetings, EPS Hosts Dinner For MLAs & Justify Alliance With BJP

AIADMK general secretary Edappadi K Palaniswami, EPS, hosted a dinner for party MLAs at his residence on Wednesday, April 23, following the formal revival of the party's alliance with the Bharatiya Janata Party (BJP) on April 11, The New Indian Express reported.The event was attended by nearly all AIADMK MLAs and several senior leaders, ahead of two key internal meetings - the district secretaries' meeting on April 25 and the executive committee meeting scheduled for MayThe dinner, seen as a move to solidify support within the party ranks, comes at a critical juncture. The AIADMK-BJP alliance has been a contentious topic within the party, especially since the two parted ways in 2023 after a period of strained ties. Despite that, both parties have now agreed to rejoin forces, signaling a renewed effort to challenge the ruling DMK in the 2026 Tamil Nadu Assembly elections, the report added.The AIADMK and BJP first joined hands during the 2019 Lok Sabha elections and continued their alliance in the 2021 Tamil Nadu Assembly elections. While the partnership helped the AIADMK consolidate a broader anti-DMK voter base, it also drew criticism from some sections within the party, particularly over ideological differences and issues of regional political autonomy.

# Dombivli Protestors Ask People To Check Names Before UPI Payments– Know Why



Tensions have increased in Dombivli, Thane, following the brutal terror attack that took place on Tuesday in Pahalgam, Jammu and Kashmir. The attack has caused deep anger among local residents, who have now launched protests and called for a complete bandh (shutdown) in Dombivli on Thursday.According to a Times Now report, the protests, which are strongly anti-Pakistan in nature, began soon after the news of the attack broke. Many protestors gathered in the area to show their grief and demand justice for the victims. The protestors have also urged citizens to be cautious while making UPI payments, asking them to verify the recipient's name before completing any transaction.

**Pahalgam Terror Attack**

The announcement regarding the bandh and protest actions was made in the presence of Maharashtra Chief Minister Devendra Fadnavis. He was in attendance during the ceremony where the last respects were paid to those killed in the attack.The terror attack occurred at around 3 pm on Tuesday in Pahalgam, a popular tourist destination in Jammu and Kashmir. Survivors of the attack have shared disturbing details. According to them, the terrorists stopped the tourists, asked their names and religion, and even demanded to see their Aadhaar identification cards.As per the same report, state BJP president and Maharashtra minister Chandrash ekhar Bawankule confirmed that six of the victims in the attack were from Maharashtra. He added that Chief Minister Fadnavis was personally taking updates on the situation. "The terrorists deliberately targeted Hindus after identifying them. This shows that the attackers wanted to divide people on religious lines," Bawankule said.

**India's Response To The Attack**

In a strong reaction to the attack, the Indian government has taken multiple diplomatic steps against Pakistan. On Wednesday, Foreign Secretary Vikram Misri addressed the media and said all Pakistani nationals in India have been asked to leave the country within 48 hours.He also announced that diplomatic ties with Pakistan would be downgraded. This includes the expulsion of military officials from the Pakistani Embassy. Additionally, he mentioned that the Cabinet Committee on Security (CCS) met on Wednesday evening to discuss further action.One of the most significant decisions announced was the suspension of the Indus Waters Treaty of 1960. The treaty, which governs the sharing of river waters between India and Pakistan, will remain suspended until Pakistan completely stops supporting terrorism across the border.The situation remains tense, and further developments are expected in the coming days. Authorities have urged citizens to remain peaceful and united during this time.

# Pakistan Will Give Befitting Response To Any Misadventure: Islamabad On India Suspending Indus Water Treaty

In its first response to India's announcement that the Indus Water Treaty of 1960 with Pakistan will be held in abeyance with immediate effect over the Pahalgam terrorist attack, Islamabad has warned New Delhi that it will give a befitting response to any misadventure.

**Pakistan Defence Minister's Statement**

Defence Minister Khawaja Asif said that India cannot take a unilateral decision on the Indus Waters Treaty as the World Bank is a guarantor. "Pakistani nation unites when it comes to matters of national identity, and that the country's armed forces, including the Air Force, have full defensive capabilities," ARY News quoted the defence minister as saying.

**Pakistan On Indus Water Treaty**

The Defence Minister stated that Islamabad wants normal relations with India and its neighbouring countries but it will not hesitate to give a strong response if provoked."We will respond to India's adventures in the same way we did during the Abhinandan episode. If India makes any misadventure, we will give a befitting response," Asif added. "Our armed forces, including the Air Force, have full defensive capabilities. We proved our strength four years ago and will do so again if needed."He then accused India of supporting terrorism in Balochistan and Khyber Pakhtunkhwa, and that the world is aware of it. He continued, "Pakistan has been the biggest victim of terrorism in the world," Asif said. "Everyone knows who is behind the militancy in Balochistan and KP."



**How It Will Impact Pakistan?**

On Wednesday evening, India announced that the Indus Water Treaty of 1960 with Pakistan will be held in abeyance, until Islamabad credibly and irrevocably abjures its support for cross-border terrorism. India's strategic use of the term "abeyance" signals that the Indus Waters Treaty isn't being permanently terminated but can be reactivated if Pakistan curbs cross-border terrorism and prosecutes those responsible.Importantly, putting the treaty "in abeyance" does not mean that all water-sharing has stopped-water will continue to flow as before. Instead, this move marks India's first significant alteration, in April 2025, to rules that until now were considered untouchable.However, suspending the treaty's operative mechanisms will halt bilateral cooperation, including the exchange of crucial hydrological data. Without timely information on river flows and dam operations, Pakistan could face severe challenges in managing its waterways, potentially precipitating a major water crisis down the line.The Indus river system comprises the main Indus River, five left-bank tributaries in India (the Ravi, Beas, and Sutlej-collectively known as the Eastern Rivers-and the Jhelum and Chenab, part of the Western Rivers), plus the Kabul River on Pakistan's side. Both nations rely heavily on these waters for agriculture, industry, and drinking supplies.

# Congress MP Rahul Gandhi Returns From US to Attend CWC Meeting After Pahalgam Terror Attack

Congress Leader of the Opposition in the Lok Sabha, Rahul Gandhi, arrived in New Delhi early Thursday morning after cutting short his official visit to the United States. His return follows the deadly terror attack in Pahalgam, Jammu and Kashmir, which claimed at least 26 lives.Congress General Secretary Jairam Ramesh confirmed that Gandhi would attend the Congress Working Committee (CWC) meeting scheduled for 10:30 AM on Thursday.The Pahalgam attack, which took place on Tuesday at Baisaran meadow, is one of the most severe terrorist incidents in the region since the 2019 Pulwama attack. Among the victims were 25 Indian nationals and one Nepalese citizen. The attack has sparked national outrage and triggered high-level security deliberations.In response, the



Union government has taken several steps, including convening a two-hour Cabinet Committee on Security (CCS) meeting chaired by Prime Minister Narendra Modi. Key measures include suspending the Indus Waters Treaty with Pakistan, closing the integrated checkpost at Attari, and halting Pakistani nationals' travel to India under the SAARC visa exemption scheme.Defence Minister Rajnath Singh is set to chair an all-party meeting today to discuss the broader impact of the attack. Prime Minister Modi and Finance Minister Nirmala Sitharaman also cut short their international visits following the incident.The families of the victims, including Indian Navy Lieutenant Vinay Narwal and Karnataka resident Manjunath Rao, have called on the government to take stronger action against terrorism. The victims were laid to rest in their respective hometowns.Authorities continue to investigate the potential cross-border linkages of the attack, with initial reports suggesting the involvement of militants associated with Pakistan. The security situation remains a primary concern as measures are strengthened to prevent further violence.










# ఉగ్రదాడి.. టీమిండియా హెడ్ కోచ్‌కు బెదిరింపులు!



టీమిండియా హెడ్ కోచ్, బీజేపీ మాజీ ఎంపీ గౌతమ్ గంభీర్‌కు హత్య బెదిరింపులు వచ్చాయి. ఐసీస్ కశ్మీర్ నుంచి తనకు బెదిరింపులు వచ్చాయని గౌతమ్ గంభీర్ ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనకు, తన కుటుంబ సభ్యులకు భద్రత కల్పించాలని కోరారు. పహల్‌గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో టీమిండియా హెడ్ కోచ్‌కు హత్య బెదిరింపులు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.పహల్‌గామ్ ఉగ్రదాడి జరిగిన రోజే ఈమెయిల్ ద్వారా ఉగ్రవాదులు తనను బెదిరించారని గౌతమ్ గంభీర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. I Kill You'అనే పదాన్ని రెండు సార్లు మెయిల్ చేసినట్లు అందులో ప్రస్తావించారు. హత్య బెదిరింపులపై గంభీర్ కార్యాలయం ఓ ప్రకటనను విడుదల చేసింది.'బీజేపీ మాజీ ఎంపీ, టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఐసీస్ కశ్మీర్ నుంచి హత్య బెదిరింపులు వచ్చాయి. ఈ విషయంపై గంభీర్.. బుధవారం ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనకు, తన ఫ్యామిలీకి భద్రత కల్పించాలని కోరారు.'అని గంభీర్ ఆఫీస్ ఓ ప్రకటనను విడుదల చేసింది.గంభీర్‌కు చంపేస్తామని బెదిరింపులు రావడం ఇదే తొలిసారి కాదు. 2021 నవంబర్‌లోనూ.. ఎంపీగా ఉన్నప్పుడు ఇలాంటి బెదింపు మెయిల్ ఒకటి వచ్చింది. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ప్రస్తుతం విశ్రాంతిలో ఉన్న గంభీర్.. ఇటీవలే కుటుంబ సభ్యులతో కలిసి హాలిడే వెకేషన్‌కు వెళ్లొచ్చారు. ప్రస్తుతం ఆయన ఇంట్లోనే ఉంటున్నారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయం తర్వాత గంభీర్ ఇంటికే పరిమితమయ్యారు. గతేడాది జూలైలో గంభీర్ టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే.కశ్మీర్‌లోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన పహల్‌గామ్‌లో పర్యాటకులపై గత మంగళవారం(ఏప్రిల్ 22) ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. మతం పేరిట ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరపడంతో 28 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై యావత్ దేశం భగ్గుమంది. గౌతమ్ గంభీర్ సైతం ఈ దాడిని ఖండిస్తూ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ క్రమంలోనే ఆయనకు బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది.

# ఈ మ్యాచ్‌లో అసలు హీరో అతనే.. టాప్ ఆర్డర్‌ను కూల్చేశాడు..

ఐదుసార్లు ఛాంపియన్స్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో పునరాగమనం చేసింది. తొలి మ్యాచ్‌ల్లో ఓడిపోయిన తర్వాత ముంబై ఇండియన్స్ ఇప్పుడు వరుసగా 5 విజయాలు నమోదు చేయడం ద్వారా పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేరుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ముంబై ఇండియన్స్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. సన్‌రైజర్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో ముంబై బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అద్భుతంగా రాణించింది. మరోసారి రోహిత్ శర్మ జట్టు తరపున బ్యాటింగ్ లో అదరగొట్టేశాడు. 70 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడాడు.బ్యాటింగ్ చేయడానికి ముందు ముంబై బౌలర్లు విధ్వంసం సృష్టించారు. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ టాప్ ఆర్డర్ ఆటగాళ్లు ట్రెంట్ బౌల్ట్ ముందు పూర్తిగా నిస్సహాయంగా కనిపించారు. ముంబై తరఫున ట్రెంట్ బౌల్ట్ 4 ఓవర్లలో 26 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. ఈ ప్రదర్శనకు గానూ ట్రెంట్ బౌల్ట్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా కూడా ఎంపికయ్యాడు. కానీ ముంబై తరపున ఒక బౌలర్ సన్‌రైజర్స్ టాపార్డర్‌ను కుప్పకూల్చాడు. ఆ ఆటగాడు మరెవరో కాదు దీపక్ చాహర్.ముంబై ఇండియన్స్ తరఫున బౌలింగ్‌లో ట్రెంట్ బౌల్ట్ మెరిశాడు. కానీ దీపక్ చాహర్ చేసిన పని వల్ల సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు పతనమైంది. ముంబై తరఫున దీపక్ చాహర్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి, 4 ఓవర్లలో కేవలం 12 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. దీపక్ చాహర్ ఈ పొదుపు బౌలింగ్ కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు పూర్తి ఒత్తిడిలో పడింది. ఇది ఇతర బౌలర్లకు ప్రయోజనం చేకూర్చింది.ఈ విధంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 143 పరుగులు మాత్రమే చేయగలిగింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులోని టాప్ బ్యాటర్లు నలుగురు కలిసి 11 పరుగులు మాత్రమే చేయగలిగారు. హెన్రిచ్ క్లాసెన్ 71 పరుగులు చేయకపోతే, అభినవ్ మనోహర్ మిడిల్ ఆర్డర్ లో 43 పరుగులు చేయకపోతే సన్‌రైజర్స్ పరిస్థితి మరింత దారుణంగా ఉండేది. సన్‌రైజర్స్ హైదరాబాద్ సాధించిన ఈ స్కోరును ముంబై ఇండియన్స్ జట్టు 15.4 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 146 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలుచుకుంది.

# దేశీ న్యాయవ్యవస్థను షేక్ చేసిన కేసుపై..!

భారతీయ న్యాయవ్యవస్థలో సవాళ్లతో సంచలనాలు సృష్టించిన పలు కేసులపై సినిమాలను తెరకెక్కించేందుకు ప్రముఖ దర్శకులు ఆసక్తిని కనబరుస్తున్న సంగతి తెలిసిందే. ఇదే ఒరవడిలో 1970లలో సంచలనం సృష్టించిన ఒక కేసులో ముస్లిమ్ యువతి పోరాట కథను, విక్టరీని ఇప్పుడు బాలీవుడ్ లో వెండితెరకెక్కిస్తున్నారు. ఇది షాభానో వర్సెస్ అహ్మద్ ఖాన్ కథ. ముస్లిమ్ కమ్యూనిటీలో భార్యాభర్తల విడాకుల వ్యవహారంలో అన్యాయానికి సంబంధించిన కథ.ధైర్యం, నిజం తప్ప తనకు ఎలాంటి అడా లేని ఒక స్త్రీ తన భర్తను, శక్తివంతమైన వక్ఫ్ బోర్డును ఎదుర్కొని, సుప్రీంకోర్టు వరకు వెళ్లి, ప్రత్యర్థుల్ని ఒంటరిగా ఎలా ఓడించిందో తెలిపే కథ ఇది. ఈ కేసు మహిళలు చట్టబద్ధమైన వాదనలు చేయడానికి పునాది వేసింది. ఇలాంటివాటిని కోర్టుల్లో అంతకుముందు అనుమతించలేదు. ఈ కేసు ప్రపంచవ్యాప్తంగా మీడియా హెడ్ లైన్స్ లో నిలిచింది. భారత ప్రజాస్వామ్యం, న్యాయవ్యవస్థను రూపొందించిన టాప్ టెన్ సంఘటనలలో ఒకటిగా నిలిచింది.స్త్రీ ద్వేషపూరిత చట్టాలలో మార్పులు తెచ్చిన అరుదైన కేసుగాను షా భానో కేసు చరిత్రకెక్కింది. వివాహం విఫలమైనప్పుడు అన్ని మతాలు లేదా కులాలు .. విభిన్న సామాజిక-ఆర్థిక వర్గాల మహిళలు తమ న్యాయబద్ధమైన హక్కులను పొందడానికి ఈ కేసు సహాయపడింది. ఈ కేసు యూనిఫామ్ సివిల్ కోడ్ కింద ఒక దేశం ఒకే చట్టం అనే ఆలోచనకు దారితీసింది. వ్యవస్థీకృత మతం ముసుగులో స్త్రీ ద్వేషపూరిత పద్ధతులకు వ్యతిరేకంగా పోరాడిన షా బానో కథ ఎంతో స్ఫూర్తిగా నిలిచింది. నిజానికి చట్టపరమైన చట్రంలో చర్చకు తావులేని స్థితిలో ముస్లిమ్ వ్యవస్థలో పాతుకుపోయిన అన్యాయాన్ని ప్రశ్నించడంలో సహకరించింది.షా బానో కేసు ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ యామి గౌతమ్ భర్తగా నటిస్తున్నారు. మొదటి షెడ్యూల్ పూర్తయింది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ ఏడాదిలో అక్టోబర్ లేదా నవంబర్ లో విడుదల కానుంది. సుపర్ణ్ ఎస్.వర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.



# మమితా బైజు డిమాండ్ బాగుంది..!

ప్రేమలు సినిమాతో సౌత్ లో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది క్యూట్ బ్యూటీ మమితా బైజు. దాదాపు ఏడెనిమిది ఏళ్లుగా మళయాళంలో నటిస్తూ వచ్చిన మమితా బైజు అక్కడ ఒక మోస్తారు క్రేజ్ తో కెరీర్ కొనసాగిస్తుండగా ప్రేమలు సినిమా ఎప్పుడైతే రిలీజైందో అప్పటి నుంచి అక్కడ మిగతా భాషల్లో కూడా అమ్మడి పాపులారిటీ పెరిగింది. తన క్యూట్ లుక్స్ తో యూత్ ఆడియన్స్ కి ఫేవరెట్ హీరోయిన్ అయ్యింది మమితా బైజు. ప్రేమలుతో తెలుగు యువత మనసులు కూడా గెలుచుకుంది ఈ చిన్నది.ఐతే ఎవరైనా హీరోయిన్ తెలుగులో కాస్త క్రేజ్ తెచ్చుకుంటే చాలు వాళ్లకి వరుస ఆఫర్లు వస్తాయి. ప్రేమలు సక్సెస్ తో మమితాకు అలాంటి ఆఫర్లు వచ్చాయి. కానీ అప్పటికే ఆమె తమిళం, మలయాళ భాషల్లో సినిమాలు ఓకే చేయడం వల్ల ఇక్కడ సినిమాలు కుదరలేదు. ఐతే మమితాకు కూడా



పర్సనల్ గా తెలుగు సినిమాల్లో నటించాలన్న ఆలోచన ఉందని తెలుస్తుంది.అందుకే ఆమె తెలుగు మేకర్స్ తో టచ్ లో ఉందని టాక్. ప్రేమలు తర్వాత తెలుగులో మంచి డిమాండ్ ఏర్పడినా తను ఆల్రెడీ కమిటైన సినిమాల వల్ల మమితా ఇక్కడ సినిమాలను చేయట్లేదు. ఐతే ప్రస్తుతం మైత్రి మేకర్స్ ప్రదీప్ రంగనాథ్ తో చేస్తున్న సినిమాకు ఆమెను హీరోయిన్ గా ఫిక్స్ చేశారు. ఐతే మమితా సినిమా ఓకే చేయాలంటే కథ కూడా ఆమెను ఇంప్రెస్ చేయాలి. ఎలాంటి సినిమా పడితే అలాంటి కథ ఓకే చేయదని టాక్.అందుకే తెలుగులో ఆఫర్లు వచ్చినా ఒకటి రెండు కథలు కేవలం సాంగ్స్ కోసమే అన్న భావన ఉండటంతో అమ్మడు కాదన్నది తెలుస్తుంది. అయితే ఇప్పటికీ మమితాకు తెలుగులో మంచి డిమాండ్ ఉంది. అమ్మడు సరైన సినిమాతో ఇక్కడ అడుగు పెడితే మాత్రం టాప్ రేంజ్ కి వెళ్లే ఛాన్స్ ఉంటుంది. ప్రేఅంలు రిలీజై ఏడాది కావొస్తున్నా ఇంకా మమితా సోషల్ మీడియాలో ఎక్కడ కనిపించినా లక్షల కొద్దీ లైకులు కొట్టేస్తున్నారు. సో యూత్ లో ఆమెకు ఉన్న క్రేజ్ ని దృష్టిలో పెట్టుకుని అయినా అమ్మడిని త్వరగా తెలుగు సినిమాల్లోకి తీసుకు రావాల్సిందే అని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. మరి మమితా తెలుగు సినిమా ఏది అవుతుందో చూడాలి. ఆల్రెడీ కోలీవుడ్ లో రెండు సినిమాలు చేస్తున్న మమితా బైజు తెలుగు తెర మీద ఎప్పుడు కనిపిస్తుందా అని ఎదురుచూస్తున్నారు ఆమె ఫ్యాన్స్.

# బర్నింగ్ స్టార్ బ్యూటీ అలియాభట్ లా ఫేమస్!



ఇండస్ట్రీకి ఎన్నెన్నో కలలు..ఆశయాలతో వస్తారు. కానీ వాళ్లలో సక్సెస్ అయ్యేది అతి కొద్ది మందే. ప్రతిభతో పాటు ఆవగింజంత అదృష్టం కూడా కలిసొస్తేనే ఇక్కడ సక్సెస్ అయ్యేది. అందులో హీరోయిన్ల విష యంలో కాంపిటీషన్ పీక్స్ లో ఉంటుందని చెప్పాల్సిన పనిలేదు. కొత్త నీరు వచ్చే కొద్ది పాత నీరు పోతుంది . సక్సెస్ అయిన కొత్త వాళ్లంతా సీనియర్ భామలతో మమేకమై కలిసి పనిచేస్తూ ముందుకెళ్తుంటారు.టైర్ 3 భామల విషయానికి వస్తే వీళ్లలో సక్సెస్ రేట్ చాలా తక్కువగా ఉంటుంది. నాలుగైదు సినిమాలు చేసి వెళ్లిపోవడం తప్ప స్థిరంగా పనిచేయడం అన్నది అందరికీ సాధ్యం కాదు. తాజాగా ఆర్తీ గుప్తా అనే మరో కొత్త భామ ఎంట్రీ ఇచ్చింది. బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు హీరోగా నటించిన సోదరా సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాలపై ఆర్తి గుప్తా చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. హిట్ అందుకుని బిజీ నాయికగా మారుతాననే ధీమా వ్యక్తం చేసింది.ఓసారి ఈ భామ వ్యక్తిగత విషయాల్లోకి వెళ్తే అమ్మడిది చండీఘడ్. ప్రస్తుతం ముంబైలో స్థిరపడింది. కొన్ని బాలీవుడ్ సినిమాలు కూడా చేసిందిట. ఆ అనుభవంతోనే టాలీవుడ్ కి వచ్చినట్లు తెలిపింది. తెలుగు సినిమాల్లో స్థిరపడాలి? అన్న ఆలోచనతో ఉన్నట్లు వెల్లడించింది. అన్ని తరహా సినిమాలు చేయాలంటోంది. బాలీవుడ్ లో అలియాభట్ నటన అంటే ఇష్ట అంటోంది. ఆమెలా శక్తివంతమైన పాత్రలు పోషిం చాలని ఉందని తెలిపింది.అలాగే టాలీవుడ్ లో అల్లు అర్జున్ అంటే ఇష్టమని తెలిపింది. ఆర్తి గుప్తాకి ఇదే తొలి సినిమా. మరి ఇందులో అమ్మడి పెర్ఫార్మెన్స్ ఎలా ఉంటుందో చూడాలి. ప్రతిభావంతుల్ని ప్రోత్సహించడంలో టాలీవుడ్ ఎప్పుడు ముందుంటుంది. అందులోనూ పరభాషా హీరోయిన్లు ఎంకరేజ్ చేయడంలో మరింత ఉత్సాహంతో ఉంటుంది. మరి టాలీవుడ్ టఫ్ కాంపిటీషన్ నడుమ ముంబై బ్యూటీ ఎలాంటి ఛాన్సులం దుకుంటుందో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM